

# ఉమ్మడి జిల్లా భూ అక్రమార్కుల గుండెల్లో దడ

## 22 ఎ అసెంబ్లీచర్చల్లో సీఎం రేవంత్ రెడ్డి భూ అక్రమ దారుల చిట్టావిప్పి చర్యలకు ఆదేశాలు

## భయం ఆందోళనలో పడ్డ బడా నాయకులు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 17 సెప్టెంబర్ 2026
పేజీలు : 8


# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత
- ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు
- ఆర్టీసీలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం
- నాగోల్‌లో ఆర్టీసీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వివేక్ వెంకటస్వామి





## ప్రభుత్వం బేషరతుగా ఆది వాసి

# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

- లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి.. ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేయాలి
- ఆరు నెలలే శాంతియుత పోరాటం .. ఆ తర్వాత రణరంగమే
- తుడుం దెబ్బ రాష్ట్ర అధ్య క్షుడు మైపతి అరుణ్ కుమార్



# వీధి దీపాలను పరిశీలించిన ఉప సర్పంచ్ దోడ్డజి (బాపన్)

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి: మండలంలోని సరండి గ్రామపంచాయతీ పరిధి నార్లాపూర్ గ్రామంలో ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు ప్రజలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో బల్బులను ఏర్పాటు చేయడంతో రాత్రి వేళల్లో గ్రామం విద్యుత్ వెలుగులతో కనిపిస్తోంది. గతంలో చీకటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు వీధి దీపాల ఏర్పాటు కొంత మేరకు ఉపశమనం కలిగించింది. ఈ సందర్భంగా సరండి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుర్నులే దోడ్డజి (బాపన్) నార్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వీధి దీపాలను పరిశీలించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ బల్బుల పనితీరును, వెలుతురు అందుతున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీధుల్లో అవసరమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ కూడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాల్సిన అంశంపై స్థానికులతో మాట్లాడారు. ప్రజలకు రాత్రి వేళల్లో ఇబ్బందులు లేకుండా ప్రతి వీధిలో తగినంత వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన బల్బుల్లో ఏవైనా పనిచేయకపోతే వాటిని వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట కొత్త బల్బులు ఏర్పాటు చేయాలని సంబంధిత వారికి సూచించారు. కేవలం బల్బులు ఏర్పాటు చేయడంతో సరిపెట్టకుండా వాటి నిర్వహణపై కూడా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. గ్రామాల్లో



మౌలిక వసతుల కల్పనకు గ్రామపంచాయతీ ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతాయని ఉప సర్పంచ్ గుర్నులే దోడ్డజి (బాపన్) పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ పరిధిలోని సమస్యలను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో నార్లాపూర్ గ్రామంలోని పలు ప్రాంతాల్లో రాత్రి సమయంలో వెలుతురు అందుబాటులోకి రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని మిగిలిన అవసరాలను కూడా గుర్తించి దశలవారీగా సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# రాంపూర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం

జన్నారం మండలంలోని రాంపూర్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం రోజున పోషణ మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు కిషోర్ బాలికల్లో ఆరోగ్యం, సరైన ఆహార అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలని, పోషకాహార లోపం వల్ల పిల్లలలో మహిళల్లో రక్తహీనత ,తక్కువ బరువుతో పుట్టడం, ఎదుగుదల లోపం ఉంటుందని అందుకే నిత్యజీవితంలో లభించే ఆకుకూరలు ,కూరగాయలు పండ్లు,పాలు, గుడ్లు,తృణధాన్యాలు ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూతి రామయ్య, ఐసిడిఎస్




సూపర్వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు విజయ, సుశీల, మగ్గిడి సంధ్యారాణి, ఆశా కార్యకర్త రాజమణి,గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# తన కుమారుని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయండి

**తాండూర్: సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి)** తన కుమారుని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని రాజీవ్ నగర్ కు చెందిన ఉప్రే కిషన్, అతని భార్య గౌరు లు అన్నారు. బుధవారం రోజున తాండూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ కుమారుడు ఉప్రే ప్రణీత్ గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణిలో ఉద్యోగం చేస్తూ గత ఏప్రిల్ 22న తమ ఇంట్లో ఉరి వేసుకుని మరణించినాడు అన్నారు. తమ కుమారుని మృతికి రాజీవ్ నగర్ లో నివాసముంటున్న ఒక యువతి కారణమన్నారు. ఆ యువతి తన కుమారుని వద్ద నుండి డబ్బులు, వస్తువులు తీసుకుని శారీరకంగా మానసికంగా తన కుమారుని హింసించిందన్నారు. దానివల్లనే తన కుమారుడు ఉరి వేసుకొని చనిపోయాడన్నారు. తన కుమారుని




మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తన కుమారుని మృతికి కారణమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు.

## కూరగాయలతో వినాయకుడు తయారుచేసిన ముస్లిం విద్యార్థిని

**జన్నారం,సెప్టెంబర్16 (ప్రజా జ్యోతి)**జన్నారం మండలం లోని కలమడుగు వివేకానంద పాఠశాలలో యూకేజీ చదువు తున్న ముస్లిం విద్యార్థిని అజీజ గణ పతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కూరగాయలతో వినాయకుడిని తయారు చేసి అందరిని ఆకట్టుకోవడమే కాకుండా మతసామరస్యాన్ని చాటుకుంది. చిన్న వయసు లోనే విద్యార్థిని అజీ జాకుల మతాలకు అతీతంగా మత



సామరస్యాన్నిచాటడం అభినందనీయమని, అలాగే ఆమెను ప్రోత్స హించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ అమరగొండ సతీష్ గౌడ్ అభినందించారు. కూరగాయలతో వినాయకుని తయా రుచేసిన విద్యార్థినిని ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణ అనేది ప్రభుత్వానిదే బాధ్యత కాదు, ప్రతి వ్యక్తి బాధ్యత

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన




**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కు ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. సునీత మార్గదర్శకత్వంలో జంతుశాస్త్ర అధ్యాపకురాళ్లు ఇ. శైలజ, కే. రవళి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, భూమిపై జీవరాశులను సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత (యూవీ) కిరణాల నుంచి ఓజోన్ పొర రక్షిస్తుందని వివరించారు. ఓజోన్ పొర క్షీణత కు కారణాలు, దాని వల్ల పర్యావరణంపై, మానవ ఆరోగ్యంపై కలిగే ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా సీఎఫ్ సీలు, హాలోన్లు వంటి ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాల విని యోగాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ, పర్యావరణహిత మైన విధానాలను ప్రతి ఒక్కరూ అవలంబించాలని సూచించారు. ఓజోన్ పొర పరిరక్షణలో మాంట్రియల్ ప్రోటోకాల్ ప్రాముఖ్యతను కూడా విద్యార్థులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్క ప్రభుత్వానికే పరిమితమైన బాధ్యత కాదని, ప్రతి వ్యక్తి, సమాజం సమష్టిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రిన్సిపాల్ డా. పి. సునీత మాట్లాడుతూ, విద్యార్థులు బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదిగి, భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షించడంలో చురుకైన భాగస్వాములు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓజోన్ పొర పరిరక్షణ, ఆరోగ్యకరమైన పర్యావరణం ఆవశ్యకతపై అవగాహన పొందారు. “ఓజోన్ పొరను కాపాడుదాం -- జీవాన్ని రక్షిద్దాం - మన భవిష్యత్తును పరిరక్షిద్దాం” అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై మరింత అవగాహన పెంపొందించడంలో విజయవంతమైంది.

# టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో రెండో రోజు మహా అన్నదానం

**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులను పురస్కరించుకొని రెండో రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీమతి, శ్రీ ఎం.డి. హబీబ్ హుస్సేన్ దంపతుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎం.డి. హబీబ్ హుస్సేన్ దంపతులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. టీఎన్జీవో హౌసింగ్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక మండలి వద్ద నవరాత్రులను పురస్కరించుకొని దాతల సహకారంతో ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో రెండో రోజు మహా అన్నదానానికి సహకరించిన ఎం.డి. హబీబ్ హుస్సేన్ దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే ముఖ్య అతిథులుగా హాజరైన మంచిర్యాల



మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ కార్పొరేటర్ రాచకొండ గోపాల్ రావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ, ఆర్అండ్‌బీ ఎస్ఈ కె. రాము, డీఈ చి. రమేష్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్ సైడ్‌ల మొండయ్య, సొసైటీ నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, తిరుపతిరెడ్డి, సునీత, ఎన్. సత్యనారాయణ, టి. తిరుపతి, బెక్కం ఉషన్నతో పాటు టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు కుట్టు మిషన్లు

## సెప్టెంబర్ 30లోగా దరఖాస్తు చేసుకోవాలి

**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేద బీసీ మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం "ఇందిరమ్మ ఇండ్లకు కుట్టు మిషన్ పంపిణీ పథకం " ను ప్రారంభించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీమతి రాజేశ్వరి తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన మహిళలకు కుట్టు మిషన్లు అందించేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన మహిళలు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా 13,సెప్టెంబర్ 2026 నుంచి 30,సెప్టెంబర్ ,2026 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే మహిళల వయస్సు 18 సంవత్సరాలు నిండి 55 సంవత్సరాల లోపు ఉండాలని, నిరుద్యోగ మహిళలు, పేదలు, నిరాదరణకు గురైన వితంతువులు, ఒంటరి, విడాకులు పొందిన మహిళలు, ఇతర మహిళలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దరఖాస్తుదారులు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారై ఉండాలని, కనీస విద్యార్హత 5వ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. అలాగే ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1 లక్ష 50 వేలు , పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల వరకు ఉండాలని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బీసీ ఓబీసీ ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ ద్వారా ఆర్థిక లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కారని స్పష్టం చేశారు. పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తుదారులు సంబంధిత దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని, కులం, ఆదాయం, నివాసం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యార్హతలు, టైలరింగ్ శిక్షణ/అనుభవం తదితర ధ్రువీకరణ పత్రాలను జత చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను సంబంధిత లిమండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)కు, పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కమిషనర్‌కు 30, సెప్టెంబర్ , 2026లోగా సమర్పించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రాజేశ్వరి తెలిపారు. ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తును సంబంధిత అధికారికి సమర్పించిన తర్వాతే దరఖాస్తు పరిశీలనకు తీసుకోబడుతుందని, అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# ఉద్యమ కళాకారులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రాష్ట్ర నాయకుడు కొండుకూరి రాజు



**జన్నారం,సెప్టెంబర్16(ప్రజాజ్యోతి)**తెలంగాణ ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు గడిచిన,ఇప్పటివరకు ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర నాయకుడు కొండకూరి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభలో కళాకారులపై కపట ప్రేమ చూపుతూ మాట్లాడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి, మంత్రి జూపల్లి కృష్ణారావు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాల కోసం మేనిఫెస్టోలో పెట్టిన జీవో ను వెంటనే అమలుపరచాలని లేనిపక్షంలో ఉద్యమ కళాకారులంతా కలిసి రవీంద్ర భారతి రిటైర్డ్ చేస్తామని హెచ్చరించారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 550 మంది ఉద్యోగాలు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే కళాకారులకు అందరికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గోసి గొంగడేసి పోరుపాటలతో ధూమ్ ధామ్ చేసి మా జీవితాలను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర వహించిన కళాకారులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని, అంతేకాకుండా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్, మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు సాంస్కృతిక సారధి మంత్రులు ఉమ్మడి అదిలాబాదులో ఎక్కడ సమావేశాలు నిర్వహించిన కళాకారులంతా కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.

# కార్మికులపై నిర్బంధాలు ఎత్తివేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**

**సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సామూహిక నిరసన దీక్ష**



**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కార్మికుల పోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న ఆంక్షలు, నిర్బంధాలను వెంటనే ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే అక్రమంగా అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సరి కాదన్నారు. ప్రజా పాలన అంటే మహిళా కార్మికులను రోడ్లపైకి లాగడం, అక్రమంగా అరెస్టు చేయడం కాదని అన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో కార్మికుల పోరాటాలను ఆపలేరని స్పష్టం చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సామూహిక నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చి, వాటిని అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడిచినప్పటికీ కార్మిక వర్గానికి ఇచ్చిన హామీల అమలుపై తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. దీంతో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు, పోరాటాలు చేపడుతుంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో నిర్బంధ చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో కనీసం ధర్నా చేసుకునేందుకు కూడా అనుమతులు నిరాకరించడం సబబు కాదన్నారు. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అంగన్‌వాడీ, ఆశా సంఘాలు ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపులను భగ్నం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రంజిత్ కుమార్ పేరొన్నారు. వివిధ జిల్లాల్లో నాయకులను ముందురోజు రాత్రే వారి ఇళ్ల వద్ద అరెస్టు చేశారని, సీఐటీయూ రాష్ట్ర నాయకులను సైతం తెల్లవారుజాము నుంచే పోలీసులు వెంబడించి అరెస్టులకు పాల్పడ్డారని అన్నారు. వందలాది మంది పోలీసులను మోహరించి ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా పని చేస్తున్న సీఐటీయూ నాయకులను సంఘ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి పథకాలు మినహా మిగిలిన హామీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, అంగన్‌వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు వేతనాన్ని రూ. 18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ-ప్రైమరీ పీఎం శ్రీ విద్యను కొనసాగించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ వీఓఏలు, గ్రామ పంచాయతీ మున్సిపల్, మెడికల్ అండ్ హెల్త్, యూనివర్సిటీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆర్టీసీ, విద్యుత్, బొగ్గు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్, బిల్డింగ్, బీడీ, హమాలీ, పవర్‌లూమ్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధ్యత కలిగిన ప్రభుత్వం కార్మికుల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలని, లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, జిల్లా కమిటీ సభ్యురాలు ఏ. పద్మవతి, ఆశా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శోభ, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేత.




**మందమర్రి, సెప్టెంబర్ 16(ప్రజాజ్యోతి ):** గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మందమర్రి శాఖ ఖాతాదారు మొయ్య లావణ్య ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఆమె కుటుంబానికి ప్రమాద భీమా ద్వారా రూ.2 లక్షల ఆర్థిక సాయం అందింది. గాయత్రి నిర్భయ సేవింగ్స్ ఖాతాకు ఉన్న ప్రమాద భీమా సౌకర్యం కింద మంజూరైన చెక్కును ఆమె భర్త మొయ్య రాంబాబుకు ఎస్సై జి. నరేష్ అందజేశారు.ఈ సందర్భంగా శాఖ మేనేజర్ ఎం. సతీష్ మాట్లాడుతూ రైతులకు 10.50 శాతం వార్షిక వడ్డీతో వ్యవసాయ రుణాలు, వ్యాపారులకు రుణ సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ.8,600 వరకు రుణం, 24 గంటల ఏటీఎం సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పరిసర గ్రామాల్లో బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల ద్వారా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో జూనియర్ ఆఫీసర్ జె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ కార్మికులకు ఆన్‌లైన్ మెడికల్ బిల్ సదుపాయం కల్పించాలి

**అఖిల భారతీయ కూల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షులు పులి రాజారెడ్డి**




**మంచిర్యాల, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి ):** సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సీపీఆర్ ఎంఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో మెడికల్ బిల్లులు సమర్పించే సదుపాయం కల్పించాలని అఖిల భారతీయ కూల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షులు పులి రాజారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఆర్ఎంఎస్ స్కీమ్‌లో భాగంగా మెడికల్ బిల్లుల సమర్పణకు యాజమాన్యం ఆన్‌లైన్ పోర్టల్ సదుపాయాన్ని ప్రారంభించడం స్వాగతించదగిన విషయమని బుధవారం అయన మాట్లాడారు . ఈ సదుపాయం 19, సెప్టెంబర్ ,2026 నుంచి అందుబాటులోకి రానున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇదే తరహా సదుపాయాన్ని సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కూడా వర్తింపజేయాలని కోరారు. రిటైర్డ్ కార్మికులు మెడికల్ బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్‌లైన్‌లోనే బిల్లులు సమర్పించే అవకాశం కల్పించాలని అన్నారు. దీనివల్ల బిల్లుల సమర్పణ, పరిశీలన, పరిష్కార ప్రక్రియ మరింత సులభతరం అవుతుందన్నారు. రిటైర్డ్ కార్మికుల వయస్సు, ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని కోరారు. సీపీఆర్ఎంఎస్ ఆన్‌లైన్ పోర్టల్‌ను రిటైర్డ్ కార్మికులకు కూడా అందుబాటులోకి తీసుకురావడంతో వైద్య బిల్లుల ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. రిటైర్డ్ కార్మికుల వైద్య సదుపాయాలకు సంబంధించిన ప్రక్రియలను మరింత పారదర్శకంగా, సులభంగా మార్చాలని అఖిల భారతీయ కూల్ మైన్స్ పెన్షనర్స్ మహాసంఘ్ అధ్యక్షులు పులి రాజారెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

# గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

**నిమజ్జనం పూర్తయ్యే వరకు జాగ్రత్తలు తప్పనిసరి**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను బుధవారం సీపీ స్వయంగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాలను పోలీసుల అనుమతులు, నిబంధనలకు లోబడి ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించ రాదని, మండపాల వద్ద విద్యుత్ అలంకరణలు, వైరింగ్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. మండపాల వద్ద నిర్వాహకులు 24 గంటలూ అందుబాటులో ఉండాలని, భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పెట్రోల్ కార్లు, బ్లూకోల్ట్స్ సిబ్బందితో 24 గంటలూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు. ప్రతిరోజూ పోలీసు అధికారులు గణేష్ మండపాలను సందర్శిస్తూ భద్రతా ఏర్పాట్లు, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఇతర పరిస్థితులను పరిశీలిస్తున్నారని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మండపాల నిర్వాహకులు కూడా పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి పోలీసుల సూచనలు పాటిస్తే గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవచ్చని అన్నారు .మండపాల వద్ద ఏవైనా అనుకోని సంఘటనలు లేదా అనుమానా స్పద పరిస్థితులు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ సూచించారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్, ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు తదితర పోలీస్ అధికారులు ఉన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ పోర్టల్ 2.0 తరహా వైద్య సదుపాయాలు కల్పించాలి

**ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నుంచి రూ.40 నుంచి 60 వేల వసూలు చేశారు**

**మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**ఈ పథకం లో చేరని వారికి మరొక అవకాశం ఇవ్వాలి**




**మంచిర్యాల, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో రిటైర్డ్ ఉద్యోగుల వైద్య భద్రత కోసం 2018 ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తున్న సీపీఆర్ఎంఎస్ పథకాన్ని మరింత మెరుగుపరిచి, కోల్ ఇండియా పరిధిలో అమలు చేస్తున్న సీపీఆర్ఎంఎస్ పోర్టల్ 2.0 తరహాలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఆధునిక డిజిటల్ వైద్య సదుపాయాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు రాళ్లబండి రాజన్న లు డిమాండ్ చేశారు. సీపీఆర్ఎంఎస్ పథకం కోసం ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నుంచి రూ.40 వేల నుంచి 60 వేల వరకు చొప్పున వసూలు చేశారని, జీవితకాలం సంస్థకు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులకు వృద్ధాప్యంలో సమగ్ర వైద్య రక్షణ అందించడం సింగరేణి సంస్థ బాధ్యత అని వారు అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు తమ సీపీఆర్ఎంఎస్ కార్డు వివరాలు, వైద్య పరిమితి, ఇప్పటివరకు జరిగిన వైద్య ఖర్చులు, మిగిలిన బ్యాలెన్స్, వినియోగించిన వైద్య సేవలు, ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ప్రత్యేక డిజిటల్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రతి నెలా ఎస్ఎంఎస్ లేదా మొబైల్ యాప్ ద్వారా కార్డులో మిగిలిన వైద్య మొత్తాన్ని తెలియజేసే విధంగా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. సీపీఆర్ఎంఎస్ కార్డు కలిగిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందించాలని, కార్డు పరిమితుల కారణంగా అత్యవసర చికిత్సకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న వైద్య పరిమితిని పెంచి గుండె జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్యాలకు తగిన వైద్య భద్రత కల్పించాలన్నారు. గోదావరిఖని సింగరేణి హార్ట్ హాస్పిటల్‌లో రిటైర్డ్ ఉద్యోగులకు ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించాల్సిన రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జమ్మికుంటతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల కోసం మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందించాలని కోరారు . గతంలో సీపీఆర్ఎంఎస్ పథకంలో చేరలేకపోయిన అర్హులైన రిటైర్డ్ ఉద్యోగులకు మరోసారి అవకాశం కల్పించాలని, రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కూడా తగిన వైద్య రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి జీవితాంతం శ్రమించిన విశ్రాంత ఉద్యోగులు ప్రస్తుతం వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి వైద్య హక్కులను పరిరక్షిస్తూ సీపీఆర్ఎంఎస్‌ను మరింత పారదర్శకంగా, సమగ్రంగా, ఆధునికంగా తీర్చిదిద్దాలని వారు కోరారు.



# గర్భవతుల నమోదు 100 శాతం జరిగేలా చూడాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

## కుందారం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ





**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ బుధవారం కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, క్షయ వ్యాధి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గర్భవతుల నమోదు 100 శాతం జరిగేలా, గర్భిణులు, చిన్నారులకు అవసరమైన టీకాలు 100 శాతం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పీహెచ్‌సీలో వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించిన డీఎంహెచ్‌ఓ అన్ని రకాల వ్యాక్సిన్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. సబ్‌సెంటర్లలో అవసరమైన వ్యాక్సిన్ అందుబాటులో లేకపోతే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వెంటనే తెప్పించి వినియోగించాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. వాతావరణంలో మార్పుల కారణంగా జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకోసం గ్రామపంచాయతీ సర్పంచులు, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభావిత గ్రామాల్లో అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, ఇతర పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్యులను ఆదేశించారు. ఈ వారంలో నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్, ప్రపంచ రోగి భద్రత దినోత్సవం కార్యక్రమాల సందర్భంగా రోగులు, వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. పీహెచ్‌సీలో వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై డీఎంహెచ్‌ఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఈ-ఔషధి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని, టెలి-మానస్ ద్వారా మానసిక ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య క్లినిక్‌లను పరిశీలించారు. అత్యవసర మందులు, పాము కాటు, కుక్క కాటు చికిత్సకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెచ్ఈఓ రాంబాబు, వైద్యులు డాక్టర్ రవి, భారతి, జయమ్మ, నాగమణి, మక్బుల్, సాదిక్, రవి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ సాధనతో పాటు బాధ్యతాయుత ప్రవర్తన అవసరం

## ఈవ్‌టీజింగ్, మహిళల వేధింపులకు పాల్పడితే భవిష్యత్తుకు నష్టం

## మహిళలకు అండగా షీ టీమ్స్.. సమస్యలపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

## షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి








**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఉద్యోగ సాధనతో పాటు బాధ్యతాయుత ప్రవర్తన అవసరం అని, ఈవ్‌టీజింగ్, మహిళల వేధింపులకు పాల్పడితే భవిష్యత్తుకు నష్టం అని జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి తెలిపారు . రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణం గోదావరి రోడ్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పోలీస్ శిక్షణకు హాజరవుతున్న యువతీ యువకులకు బుధవారం జిల్లా షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి, సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ విధులు, మహిళలకు సంబంధించిన చట్టాలు, సమాజంలో, కార్యాలయాల్లో, ప్రయాణ సమయంలో, డిజిటల్ మాధ్యమాల్లో మహిళలు ఎదుర్కొనే వివిధ రకాల వేధింపులు, అసభ్యకర ప్రవర్తన, వెంబడించడం (స్టాకింగ్), అసభ్యకరమైన సైగలు చేయడం తదితర అంశాలపై యువతీ యువకులకు అవగాహన కల్పించారు. షీ టీమ్ ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ పోలీస్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులు, యువతీ యువకులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. సరదా పేరుతో చేసే ఈవ్‌టీజింగ్, మహిళలను వేధించడం వంటి చర్యలు భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు దారితీయవచ్చని తెలిపారు. మహిళలు, యువతులు ఎలాంటి వేధింపులు లేదా సమస్యలకు గురైనా పోలీసులను సంప్రదించేందుకు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితుల పేరు, వ్యక్తిగత వివరాలు, గౌరవానికి భంగం కలగకుండా గోప్యతకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. షాపింగ్ మాల్స్, రైల్వే స్టేషన్లు, విద్యాసంస్థలు వంటి జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మహిళలను వేధించే వారిపై, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వారిపై షీ టీమ్స్ ప్రత్యేక నిఘా కొనసాగిస్తాయని చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత తమ ప్రవర్తన విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా చట్టపరమైన సమస్యల్లో చిక్కుకుని తమ భవిష్యత్తును నష్టపరుచుకోవద్దని సూచించారు. మహిళలను గౌరవిస్తూ, చట్టాలను పాటిస్తూ, తమ భవిష్యత్తును కాపాడుకునేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్ఐ ఉషారాణి కోరారు. ఎలాంటి వేధింపులకు గురైన మహిళలు వెంటనే రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 8712659385కు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112కు ఫోన్ చేయాలని పోలీసులు సూచించారు. మహిళలు తమ సమస్యలను దాచుకోకుండా ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని, సమాజంలో మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అడ్మిన్ ఆర్ఐ సంపత్, షీ టీమ్ కానిస్టేబుళ్లు వనిత, భవానితో పాటు పోలీస్ శిక్షణ పొందుతున్న యువతీ యువకులు పాల్గొన్నారు.

# త్యాగధనుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా**
**సహకార సంఘం చైర్మన్ జాబోరే పెంటు**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత ప్రాధాన్యమైన రోజని సహకార సంఘం చైర్మన్ జాబోరే పెంటు అన్నారు. నాటి పరిస్థితులు, ప్రజల పోరాటాలు, త్యాగాలు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. స్వేచ్ఛ, హక్కులు, ఆత్మగౌరవం కోసం ఎందరో తమ జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు చరిత్రను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సెప్టెంబర్ 17ను కేవలం ఒక ఉత్సవంగా చూడకూడదని జాబోరే పెంటు అన్నారు. ఈ రోజు వెనుక ఉన్న చరిత్రను, ప్రజల పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. నేడు మనం స్వేచ్ఛగా, స్వతంత్రంగా మన కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామంటే దాని వెనుక లక్షలాది మంది పోరాట యోధుల త్యాగాలు ఉన్నాయని అన్నారు. ఆ త్యాగాలను మర్చిపోతే మన చరిత్రను మర్చిపోయినట్లేనని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 సందర్భంగా గతాన్ని స్మరించుకోవడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆ చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. చరిత్ర అనేది కేవలం పుస్తకాల్లో ఉండే విషయం కాదని, మన హక్కులు, మన స్వేచ్ఛ, మన సామాజిక జీవనం ఎలా ఏర్పడ్డాయో తెలుసుకోవడానికి చరిత్ర ఎంతో అవసరమని జాబోరే పెంటు అన్నారు. గతంలో ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులు, వాటిపై జరిగిన పోరాటాలు, నాయకుల త్యాగాలను యువత తెలుసుకోవాలని సూచించారు. పోరాటాల ద్వారా వచ్చిన హక్కులను బాధ్యతగా వినియోగించుకోవాలని, చరిత్రను తెలుసుకున్నప్పుడే భవిష్యత్ సమాజాన్ని సరైన దిశలో నిర్మించగలమన్నారు. కొమురం భీం జిల్లా అంటేనే పోరాట పుటిగడ్డ అని జాబోరే పెంటు అన్నారు. ఈ నేలపై ఆదివాసీ హక్కుల కోసం కొమురం భీం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. 'జల్, జంగల్, జమీన్', 'మా ఊళ్లో మా రాజ్యం' అనే నినాదాలతో ఆదివాసీల హక్కుల కోసం ఆయన పోరాడారని తెలిపారు. భూమి, అడవి, నీటిపై తమ హక్కులను కాపాడుకోవడానికి ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. కొమురం భీం పేరు ఈ జిల్లాకు ఉండటం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఆయన ఆశయాలను గుర్తు చేసుకుంటూ ఆదివాసీ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొమురం భీం పోరాటం కేవలం ఒక వ్యక్తి పోరాటం కాదని, అది హక్కుల కోసం జరిగిన పోరాటానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఆయన చూపిన స్ఫూర్తిని నేటి తరంలో కొనసాగించాలంటే విద్య, ఉపాధి, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానాలను కాపాడుకుంటూనే ఆధునిక సమాజంలో ముందుకు సాగాలని జాబోరే పెంటు అన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి చేరేలా సమష్టిగా పనిచేయాలని సూచించారు. తెలంగాణ కోసం తన పదవిని సైతం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జాబోరే పెంటు అన్నారు. తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన కృషి, త్యాగం చిరస్మరణీయమన్నారు. అలాంటి త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ పుటిగడ్డలో తాను జన్మించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ నేలతో తనకున్న అనుబంధం తన బాధ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. ఈ ప్రాంత చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని గౌరవిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో దశల్లో అనేక మంది ఉద్యమకారులు పోరాటం చేశారని జాబోరే పెంటు అన్నారు. కొందరు తమ పదవులను, మరికొందరు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి ఉద్యమానికి అంకితమయ్యారని తెలిపారు. ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరజీవుల త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. తెలంగాణ ఉద్యమకారులందరికీ ఉద్యమాభివందనాలు తెలుపుతూ, అమరజీవుల త్యాగాలకు శిరస్సు వంచి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సాధించుకున్న తరువాత మన బాధ్యత మరింత పెరిగిందని జాబోరే పెంటు అన్నారు. ఉద్యమ సమయంలో మనం ఏ లక్ష్యాల కోసం పోరాడామో, ఆ లక్ష్యాలను గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు మెరుగైన జీవనం, గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు అవకాశాలు, విద్యా--వైద్య రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. తెలంగాణ సాధనతో ప్రయాణం ముగిసిపోలేదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాజాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. సహకార రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ముఖ్యమైనదని జాబోరే పెంటు అన్నారు. రైతులు, గ్రామీణ ప్రజలు తమ అవసరాలను సమష్టిగా పరిష్కరించుకునే విధంగా సహకార వ్యవస్థ పనిచేయాలని తెలిపారు. సహకార సంఘాల ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా చూడాలని, రైతులకు, సభ్యులకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. యువత తెలంగాణ భవిష్యత్తు అని జాబోరే పెంటు అన్నారు. గత చరిత్రను తెలుసుకుని, వర్తమానాన్ని అర్థం చేసుకుని, భవిష్యత్తును నిర్మించాలని సూచించారు. విద్యను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తుంచుకుని సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మన గ్రామం, మన ప్రాంతం, మన తెలంగాణ అభివృద్ధికి యువత భాగస్వాములు కావాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదని జాబోరే పెంటు అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, తాగునీరు, రవాణా వంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆదివాసీల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఆదివాసీ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు పెరగాలని, మహిళలు, రైతులు, యువత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. త్యాగధనుల ఆశయాలను మాటల్లో మాత్రమే స్మరించుకోవడం కాకుండా ఆచరణలో చూపించాలని జాబోరే పెంటు అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం, సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, అవసరమైన వారికి అండగా నిలవడం ద్వారా వారి స్ఫూర్తిని కొనసాగించవచ్చన్నారు. తన వంతుగా ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, సహకార రంగం బలోపేతం వంటి అంశాల్లో తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక ఉద్యమాభివందనాలు అని జాబోరే పెంటు అన్నారు. తమ జీవితాలను ఉద్యమానికి అంకితం చేసిన పోరాట యోధులను, అమరజీవులను ఈ సందర్భంగా స్మరించుకుందామని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, హక్కులు, ఆత్మగౌరవం కోసం జరిగిన పోరాటాల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. కొమురం భీం వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు భాగస్వామిగా నిలుస్తానని జాబోరే పెంటు అన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులందరికీ, అమరజీవుల కుటుంబాలకు, ప్రజలందరికీ తన హృదయపూర్వక అభివందనాలు తెలియజేశారు.



## అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్రీయ మిషన్ శక్తి పోషణ మాసం కార్యక్రమం

**మంచిర్యాల కార్పోరేషన్ నాలుగో డివిజన్ పరిధిలోని ఆర్కే--6 అంగన్వాడీ కేంద్రం--2లో**

**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఈ నెల 9 నుంచి అక్టోబర్ 8 వరకు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న రాష్ట్రీయ మిషన్ శక్తి--పోషణ మాసం కార్యక్రమాల్లో భాగంగా మంచిర్యాల కార్పోరేషన్ నాలుగో డివిజన్ పరిధిలోని ఆర్కే--6 అంగన్వాడీ కేంద్రం--2లో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ పాల్గొని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తల్లిదండ్రులు తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించి అక్కడ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రానికి తొలిసారిగా వచ్చిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పిల్లలకు



చిన్న వయస్సు నుంచే విద్యతో పాటు పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, నాలుగో వార్డు ఆఫీసర్ మోటం నాగార్జున, మహిళా సాధికారత ప్రతినిధి విజయ, ఆర్థిక విద్యా నిపుణురాలు అప్పిక, లీప్స్ ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు సుమలత, శశికళ, కవిత, అంగన్వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో అండగా బీమా భరోసా!

### గాయత్రి బ్యాంకు ఖాతాదారుడి కుటుంబానికి

### రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కు

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** ప్రమాదవశాత్తు మృతి చెందిన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మందమర్రి శాఖ ఖాతాదారు మొయ్య లావణ్య కుటుంబానికి రూ.2 లక్షల ప్రమాద బీమా పరిహారం అందించారు. ఆమెకు ఉన్న గాయత్రి నిర్భయ సేవింగ్స్ ఖాతా ప్రమాద బీమా సౌకర్యం ద్వారా ఈ పరిహారం మంజూరైంది. మృతురాలి భర్త మొయ్య రాంబాబుకు రూ.2 లక్షల బీమా చెక్కును బుధవారం మందమర్రి పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ జి. నరేష్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. అనుకోని ప్రమాదంలో కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన సమయంలో బీమా పరిహారం ఆ కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎస్సై నరేష్ తెలిపారు.

**...ఖాతాదారుల సంక్షేమమే లక్ష్యం**

ఈ సందర్భంగా గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మందమర్రి శాఖ బ్రాంచి మేనేజర్ ఎం. సతీష్ మాట్లాడుతూ ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా వివిధ బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, పెన్షనర్లు, సాధారణ ఖాతాదారులకు సేవలు సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులకు సంవత్సరానికి 10.50 శాతం వడ్డీ రేటుతో వ్యవసాయ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన రైతులు బ్యాంకును సంప్రదించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

**....గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు**

మందమర్రి పరిసర గ్రామాల ప్రజలకు సేవలు చేరువ చేసేందుకు బ్యాంకింగ్ కరెస్పాండెంట్లను నియమించినట్లు బ్రాంచి మేనేజర్ తెలిపారు. దీంతో పెన్షనర్లు, వృద్ధులు, ఇతర ఖాతాదారులు ప్రతి పనికీ శాఖకు రావాల్సిన అవసరం లేకుండా సమీపంలోని బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల ద్వారా పలు లావాదేవీలు నిర్వహించుకోవచ్చని చెప్పారు.

**...24 గంటల ఏటీఎం సేవలు**

మందమర్రి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 24 గంటల ఏటీఎం సేవలను అందుబాటులో ఉంచినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఖాతాదారులు ఎప్పుడైనా ఈ సేవలను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

**...బంగారు ఆభరణాలపై రుణం**

తక్కువ వడ్డీ రేటుతో బంగారు ఆభరణాలపై రుణాలు అందిస్తున్నట్లు బ్రాంచి మేనేజర్ ఎం. సతీష్ తెలిపారు. గ్రాముకు గరిష్ఠంగా రూ.8,600 వరకు రుణం మంజూరు చేస్తున్నట్లు వివరించారు. అత్యవసర ఆర్థిక అవసరాలున్న అర్హత కలిగిన ఖాతాదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉచిత ఫొటోలు, జిరాక్స్ సేవలు బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ప్రారంభించే ఖాతాదారులకు అవసరమైన ఫొటోలు, జిరాక్స్ ప్రతులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతా ప్రారంభ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఈ సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. వ్యాపారస్తులకు రుణ సౌకర్యం మందమర్రి పట్టణంలోని




వ్యాపారస్తులకు వ్యాపార విస్తరణ, అభివృద్ధి, పెట్టుబడి అవసరాల కోసం రుణాలు అందిస్తున్నట్లు బ్రాంచి మేనేజర్ తెలిపారు. అర్హత కలిగిన వ్యాపారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై రుణం కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కూడా 10 శాతం వార్షిక వడ్డీ రేటుతో రుణాలు అందిస్తున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. అర్హత కలిగిన ఖాతాదారులు బ్యాంకును సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని కోరారు. ప్రమాద బీమా, రుణాలు, పొదుపు పథకాలు, ఏటీఎం తదితర సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు ప్రతినిధులు సూచించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎం. సతీష్, జూనియర్ ఆఫీసర్ జె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా భూ అక్రమార్కుల గుండెల్లో దడ

### 22 ఎ అసెంబ్లీచర్చల్లో సీఎం రేవంత్ రెడ్డి భూ అక్రమ దారుల చిట్టావిప్పి చర్యలకు ఆదేశాలు

### భయం ఆందోళనలో పడ్డ బడా నాయకులు

**ఖానాపూర్ సెప్టెంబర్ 16( ప్రజా జ్యోతి )** అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం 22 ఏ భూ అక్రమలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సుదీర్ఘ చర్చల్లో ఆయా జిల్లాల్లో అక్రమ భూ అక్రమ దారులను సర్వే నెంబర్లతో సహా భయట పెట్టిన దరిమిలా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్,ఆదిలాబాద్,కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన పలువురు బడా నాయకులు ఇతరత్రా శాఖల అధికారుల గుండెల్లో దడ పుట్టినట్లు తెలుస్తోంది నిర్మల్ జిల్లాలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులతో పాటు రియల్ ఎస్టేటర్లు బడా భూస్వాములు అధికార ప్రతిపక్ష హోదాల్లో వందలాది ఎకరాలు అక్రమంగా ప్రభుత్వ భూములను మార్చుకున్న ట్లు పరిశీలకులు భావిస్తున్నారు 22 ఎ ప్రకారం గౌటాన్, ప్రభుత్వ ఇనాం వ్యకప్ బోర్డ్,దేవాదాయ, శిఖం, లావిని పోరంబోకు పడేత్ అటవీశాఖకి చెందిన అనేక ఎకరాల భూములు తో పాటు తమకు చెందిన పట్టా భూములకు అనువుగా ఉన్న చిన్నకారు సన్నకారు బీసీ దళిత గిరిజన భూములను సైతం భూస్వాములు రాజకీయ పలుకుబడి కలవారు నయానా భయానా భయభ్రాంతులకు గురిచేసి కలుపుకున్నట్లు ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల పలువురు వ్యాఖ్యానిస్తు న్నట్టు తెలిసింది జిల్లా సరిహద్దులను మార్చుకొని అటవీశాఖ భూములతో పాటు రిజర్వు శిఖం భూములు సైతం వదలకుండా జిల్లాలో ఉన్న తాధికారులతోపాటు గత ప్రభుత్వ అధికార ప్రతిపాక్షాల్లో స్నేహ బంధాలను కలుపుకొని భూ కుంభ కోణాల్లో కుమ్మక్కై కొన్ని సామాజిక వర్గాలు స్వతం గాను పార్టీల పరంగాను దోచుకున్నట్లు తెలుస్తోంది.రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా చేసిన భూ అక్రమ దారులపై ఆదేశాలతో ఏ జిల్లాలో ఏం జరుగుతుందో గత దశాబ్దాల కాలం



క్రితం నుండి సర్వేలు జరిపిస్తే సరైన ఆధారాలు చూపని భూములు కోల్పోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని ఇప్పటినుండే ఆందోళన పడుతున్నట్లు తెలిసింది అయితే ఆయా రెవెన్యూ తాసిల్ కార్యాలయాల్లో పాత రికార్డులు సైతం మాయం అయినట్లు తెలిసింది

**అక్రమార్కుల భూముల్ని వెనక్కి తీసుకుంటాం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పలుమార్లు వెల్లడి**

ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలో ఆదివాసి గిరిజన భూములతో పాటు దళిత బిసి వర్గాల సైతం భూస్వాములు జిల్లాలు దాటించి స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి ప్రభుత్వ పరం చేసి ఆదివాసి గిరిజనులకు పంచి తీరుతామని పలుమార్లు ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపటేల్ ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు మండల కేంద్రాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ల,మంత్రుల ఇన్చార్జి మంత్రుల సమక్షంలో బాహాటంగా



పలుమార్లు వెల్లడించారు అయితే ఈ మేరకు ఇప్పటికే అన్ని జిల్లాల్లో ముఖ్యమంత్రి ఆదేశాలతో గత ప్రభుత్వ ఆయా మాజీ, తాజా ప్రజా ప్రతినిధుల, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకుల 10 ఎకరాల పైనున్న భూములపై సీక్రెట్ గా ఉన్నత స్థాయి అధికారులతో ఇప్పటికేసర్వే నిర్వహించి ఆధారాలు సేకరించినట్లు అసెంబ్లీలో సీఎం ప్రస్తావించిన తీరు స్థానిక ఎమ్మెల్యే భోజ్జు పటేల్ పలుసార్ల ప్రస్తావన పలు అనుమానాలకు తావిస్తున్నట్లు తెలిసిపోగా, ప్రభుత్వ భూములపై కన్నేసి స్వాధీనం కోసం న్యాయస్థానాల్లో కేసులు వేసి స్థానిక తహసిల్ రెవెన్యూ కార్యాలయంలో బదిలీలు చేసుకున్నట్లు తెలితే ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాల్సిందే నన్న సంకేతాలు అసెంబ్లీ సీఎం ప్రసంగం ద్వారా తేటతెల్లమైంది అయితే ఈ 22 ఏ ప్రక్రియలో నిజమైన నిరుపేదలకు చెందిన భూములు అక్రమాలకు గురి అయితే వాటిని తిరిగి వారి కుటుంబాలకు అంద చేయాలని పలువురు కోరుతున్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత**

**ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు**

**ఆర్టీసీలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం**

**నాగోల్‌లో ఆర్టీసీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వివేక్ వెంకటస్వామి**






**మంచిర్యాల, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శక్తి, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాగోల్‌లో నిర్వహించిన ఆర్టీసీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని కార్మికులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తమ సమస్యలు, అభిప్రాయాలను మంత్రిగారి దృష్టికి తీసుకురాగా, వాటిని మంత్రి శ్రద్ధగా విన్నారు. ఆర్టీసీ కార్మికులు ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముకలాంటి వారని, ప్రతిరోజూ ఎండ, వానలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ లక్షలాది మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి అభినందించారు. తాను మెడికల్ కాలేజీలో చదువుతున్న సమయంలో చిక్కడపల్లి బస్‌స్టాప్ నుంచి 137 నంబర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించేవాడినని మంత్రి వివేక్ వెంకటస్వామి గుర్తుచేసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పటి నుంచే డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. అందువల్ల ఆర్టీసీ కార్మికుల సమస్యలపై తనకు మొదటి నుంచే అవగాహన ఉందన్నారు. ఆర్టీసీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. కార్మికుల హక్కులు, గౌరవం, భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్టీసీలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సంస్థలో కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంలో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతో కీలకమని అన్నారు . వారి సేవలను మంత్రి అభినందించారు.

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలి



**మంచిర్యాల, 16,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో, గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించే వరకు సింగరేణిలోని అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను కార్మికుల సమస్యలపై చర్చించేందుకు యాజమాన్యం ఆహ్వానించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకే-1ఏ, ఐకే-ఓసీ గనుల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సెక్రటరీ, పిట్ కమిటీ నేతృత్వంలో సంబంధిత గనుల మేనేజర్లు కోటయ్య, శంకర్‌లకు వినతిపత్రం అందజేశారు. సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీతో పాటు ఇతర కమిటీలలో కార్మికుల సమస్యలపై మాట్లాడేందుకు అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు అవకాశం కల్పించాలని కోరారు. సింగరేణిలో 2023 డిసెంబర్ 27న రెండు సంవత్సరాల కాలపరిమితితో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించారని తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సుమారు తొమ్మిది నెలల ఆలస్యంతో గుర్తింపు లేఖ తీసుకోవడంతో ఆ కాలం కూడా గడిచిపోయిందన్నారు. ప్రస్తుతం గుర్తింపు కాలపరిమితి ముగియడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయని అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగే వరకు యాజమాన్యం అన్ని రిజిస్టర్డ్ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి, కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలను, కార్మికులను ఐక్యం చేసి కమిటీలు జరిగే సమయంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వాసు, సాయి, కీర్తి, శంకర్, రాజశేఖర్, వినయ్, అనిల్, సుధీర్, పాషా, రమేష్, అమర్, అఖిల్, కొమరయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ అయ్యప్ప ఆలయంలో అద్భుత దృశ్య

**అయ్యప్పస్వామి పాదాలను తాకిన తొలి సూర్యకిరణాలు**



**సోన్,సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి):** ఉమ్మడి జిల్లాలో తొలి అయ్యప్ప ఆలయంగా పేరుగాంచిన సోన్ మండలం కడ్తాల్ శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప ఆలయంలో బుధవారం ఉదయం అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. సూర్యోదయ వేళ తొలి లేలేత కిరణాలు ఆలయంలోని అయ్యప్పస్వామి పాదాలను నేరుగా తాకడంతో భక్తులు ఆ దృశ్యాన్ని కనులారా వీక్షించి పరవశించిపోయారు. స్వామివారి పాదాలపై సూర్యకిరణాలు పడిన దృశ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు ఆలయానికి వచ్చిన భక్తులు ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు. సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకిన సమయంలో ఆలయ ప్రాంగణం భక్తిశ్రద్ధలతో మార్మోగింది. మామూలు రోజుల్లో ఈ విధంగా సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకే దృశ్యం కనిపించదని వినాయకచవితి, దసరా, ఉగాది వంటి పర్వదినాల సమయంలో మాత్రమే ప్రత్యేకంగా సూర్యకిరణాలు స్వామివారి పాదాలను తాకుతుంటాయని ఆలయ గురుస్వామి నర్సారెడ్డి తెలిపారు.

## జపాన్ పర్యటన ముగించుకుని వచ్చిన మస్కాపూర్ హెచ్ఎం జాడి శ్రీనివాస్‌కు వీడిసి సన్మానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పీఎం శ్రీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు జాడి శ్రీనివాస్ విద్యా విషయక అధ్యయన నిమిత్తం జపాన్ పర్యటనకు వెళ్లి విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్‌ను మస్కాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీడీసీ ప్రతినిధులు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు జాడి శ్రీనివాస్ అందిస్తున్న సేవలను కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాన్ని సందర్శించి రావడం పాఠశాలకు, గ్రామానికి గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. సన్మానం అనంతరం హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ... జపాన్‌లోని విద్యా విధానం, అక్కడి సాంకేతికత, క్రమశిక్షణ, సమయపాలన మరియు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే ప్రోత్సాహం గురించి కమిటీ సభ్యులకు వివరించారు. అక్కడి ఉత్తమ విద్యా పద్ధతులను మన పాఠశాలలో కూడా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు చిలుకూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి నాళం శంకర్, కోశాధికారి అంబటి గంగన్న, సభ్యులు శ్రీనివాస్, వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్, శేఖర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనానికి గోదావరినది పరివాహక ప్రాంతం శుద్ధి

**ఖానాపూర్ సెప్టెంబర్ 16(ప్రజా జ్యోతి )** గణేష్ నవరాత్రులలో నిమజ్జనంలో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ ప్రాంతంలో గల గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని శుద్ధి చేశారు మున్సిపల్ చైర్ పర్సన్ అంత మౌలిక కమీషనర్ సుందర్ సింగ్ ఆదేశాలకు మున్సిపల్ పరిశుద్ధ సిబ్బందితో పర్యవేక్షకులు మానల శంకర్ బుధవారం పరిసర ప్రాంతాన గల గోదావరి నదిలోని అపరిశుభ్రత తొలగించడంతోపాటు శ్రీరామ్నగర్ నుండి గోదావరి వరకు గల రోడ్డు ఇరువైపుల గల చెట్టు పెదాలను తొలగించారు నేటి నుండి గురువారం నుంచి3వ రోజు నుండి చిన్న చితక బాల గణేష్లతో పాటు 5వరోజు7వరోజుల యువజన కుల సంఘాల గణపతి విగ్రహాలు చివరి 11వ రోజు మిగిలిన పెద్ద గణపతులు వాడవాడలకు సంబంధించిన వాటిని నిమజ్జనం చేయను నాదృష్ట




ఎలాంటి ఆటంకాలు తగలకుండా అధికారుల ప్రజాప్రతినిధుల అధికారుల ప్రజా ప్రతినిధుల ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో చదును చేశావని పరిశుద్ధ సూపర్వైజర్ మానాల

# లక్కంపూర్‌లో పోషణ్ అభియాన్' మాసోత్సవాలు

**నేరడిగొండ సెప్టెంబర్ 16( ప్రజాజ్యోతి ):** మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా గ్రామ స్థాయిలో పోషణ్ అభియాన్ మాసోత్సవాలను బుధవారం లక్కంపూర్ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు లబ్ధిదారులైన గర్భిణులు, బాలింతలు రోజువారీ తీసుకోవాల్సిన సమతులాహారం, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ మరియు పోషకాహార ప్రాధాన్యతపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతాలు ఘనంగా నిర్వహించారు. అలాగే కొత్తగా గర్భిణుల పేర్ల నమోదు, ఆరోగ్య పరీక్షలు మరియు ప్రత్యేక వైద్య శిబిరాల నిర్వహణపై గ్రామీణులకు స్పష్టమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేడమకి సుజాత గంగాధర్, సునీల్ కుమార్, పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, గోదావరి, లక్ష్మీతో పాటు స్థానిక లబ్ధిదారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి జీవనోపాధి కల్పించిన రైతు స్వరాజ్య వేదిక

**నేరడిగొండ, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన రైతు సోలాంకి శ్రీకాంత్ గత ఏడాది ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాకపోవడంతో మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో ఆయన కుటుంబానికి జీవనోపాధి కల్పించేందుకు రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్ సొసైటీ ఆర్థిక సహకారంతో రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన మేకలను పంపిణీ చేశారు. రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిటర్ విలాస్ పర్యవేక్షణలో బాధిత కుటుంబానికి మేకలను అందజేశారు. మేకల పెంపకం ద్వారా వాటి సంతతి అభివృద్ధి చెందడంతో భవిష్యత్తులో అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు పిల్లల ఉన్నత విద్య, వైద్య అవసరాలకు ఆర్థికంగా తోడ్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మేకలు అందడంతో వాటి ద్వారా వచ్చే ఆదాయంతో తమ కుటుంబం ఆర్థికంగా కొంతమేర నిలదొక్కుకునే అవకాశం ఏర్పడిందని, ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. రైతు ఆత్మహత్యల బాధిత కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో పలు సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న తెలిపారు. మేకలు, ఆవులు, గేదెలు, గొర్రెల పంపిణీతో పాటు పిండిగిర్నీలు, కుట్టుమిషన్లు, కిరాణా దుకాణాల ఏర్పాటుకు సహకరిస్తున్నామని అన్నారు. బాధిత కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ విజిటర్ విలాస్, చరణ్ సింగ్, కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటర్ షారుక్, మౌనిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కావాలంటే ఇదే వార్తకు ఇంకా 5 పవర్‌ఫుల్



పేపర్ హెడ్డింగ్స్ కూడా తయారు చేసి ఇవ్వగలను. అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిటర్ విలాస్ పర్యవేక్షణలో బాధిత కుటుంబానికి మేకలను అందజేశారు. మేకల పెంపకం ద్వారా వాటి సంతతి అభివృద్ధి చెందడంతో భవిష్యత్తులో అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. తద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు పిల్లల ఉన్నత విద్య, వైద్య అవసరాలకు ఆర్థికంగా తోడ్పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మేకలు అందడంతో వాటి ద్వారా వచ్చే ఆదాయంతో తమ కుటుంబం ఆర్థికంగా కొంతమేర నిలదొక్కుకునే అవకాశం ఏర్పడిందని, ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. రైతు ఆత్మహత్యల బాధిత కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో పలు సహాయ కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న తెలిపారు. మేకలు, ఆవులు, గేదెలు, గొర్రెల పంపిణీతో పాటు పిండిగిర్నీలు, కుట్టుమిషన్లు, కిరాణా దుకాణాల ఏర్పాటుకు సహకరిస్తున్నామని అన్నారు. బాధిత కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు వారి పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ విజిటర్ విలాస్, చరణ్ సింగ్, కిసాన్ మిత్ర ఫీల్డ్ కోఆర్డినేటర్ షారుక్, మౌనిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక




**బోథ్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**బోథ్ మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అశోక్ జాదవ్, ఉపాధ్యక్షుడిగా దొంగరి గంగయ్య, నాజ్మ, కోశాధికారిగా, పవర్ బాపు రావు, జనరల్ సెక్రటరీగా, ఎండి షకిల్, గౌరవ అధ్యక్షుడిగా అంజయ్యలు ఎన్నికైనట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఆహార వైభవం... ఆధునిక రుగ్మతలకు చిరుధాన్యాలే ఔషధం కలెక్టర్ రాజర్షి షా



**సిరికొండ, సెప్టెంబర్ 16 ( ప్రజా జ్యోతి )**ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులే సమాజ ఆరోగ్యానికి నిజమైన రక్ష అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. బుధవారం సిరికొండ మండలం నారాయణపూర్‌లో ఆర్‌పీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆదివాసీ ఆహార వైభవం' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవనశైలిలో తలెత్తుతున్న పలు అనారోగ్య సమస్యలను అధిగమించాలంటే మళ్లీ సంప్రదాయ ఆహార విధానాల వైపు మళ్లక తప్పదని అన్నారు. పూర్వీకులు అందించిన సహజసిద్ధమైన ఆహార ధాన్యాలు, చిరుధాన్యాల (మిల్లెట్స్) వినియోగంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణహిత సేంద్రీయ సాగును, మిల్లెట్ల ఉత్పత్తిని పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల విలక్షణ జీవన సంస్కృతిని, బలవర్ధక ఆహారాన్ని బాహ్య ప్రపంచానికి పరిచయం చేస్తూ గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్‌పీజీ ఫౌండేషన్ బృందాన్ని ఈ సందర్భంగా అభినందించారు.అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఫుడ్ ఫెస్టివల్' స్టాళ్లను సందర్శించి, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలతో రూపొందించిన పోషకాహార వంటకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ఉద్యానవన శాఖ అధికారి సందీప్ కుమార్, ఆర్‌పీజీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకర్ రెడ్డి, తెలంగాణ ప్రోగ్రామ్ అధికారి జి.రవికుమార్, స్థానిక సర్పంచ్ విమలాబాయి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పరిసర గ్రామాల రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు " రోజుకో సూక్తి " పుస్తకాలు ఉచితంగా అంద జేత

**సంప్రదించాలని కోరిన ఉపాధ్యాయులు వాల్గోట్ కిషన్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యార్థి దశలోనే దేశభక్తి, క్రమశిక్షణ, మానవత్వం,సామాజిక స్పృహ కలగాలనే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా కడెం మండలంలోని జిల్లా పరిషత్ లింగాపూర్ లో పని చేస్తున్న జీవ శాస్త్రం ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్ తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసి "రోజుకో సూక్తి" అనే పుస్తకాల ను ఉచితంగా పంపిణీ చేస్తున్నా మన్నారు. ఉచిత పుస్తకాల పంపిణీ లో భాగంగా ఈనెల 16 న నచ్చన్ ఎల్లాపూర్ తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల కు అందజేశారు. ప్రతి పాఠశాలలో ప్రార్థనా సమయంలో రోజుకో సూక్తి చెప్పడం వలన మంచి పౌరులుగా ఎదుగుతారని, దేశాభివృద్ధి కి కృషి చేస్తారని వాల్గోట్ కిషన్ తెలిపారు. నిర్మల్ జిల్లా లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలలు కేజీబీవీ లకు ఉచితంగా అంద జేస్తానని "రోజుకో సూక్తి " పుస్తకం కావలసిన వాళ్లు వాల్గోట్ కిషన్ 9441728535 సెల్ ఫోన్ లో సంప్రదించాలని అన్నారు

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** రామకవార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న సీపీకి సీఐ రమేష్, ఎస్ఐ శ్రీధర్ స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు.స్టేషన్ పరిసరాలు, రికార్డులు, రిసెప్షన్ కేంద్రం, సీసీటీఎన్ఎస్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, పెట్రోలింగ్ తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఫిర్యాదుదారులు, బాధితులతో మర్యాదపూర్వకంగా, మానవీయ దృక్పథంతో వ్యవహరించి వారి సమస్యలను చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని సీపీ సూచించారు. హైవే, రైల్వే స్టేషన్, కొత్త కాలనీల నేపథ్యంలో శాంతిభద్రతలు, రహదారి భద్రత, మహిళల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహిస్తూ ఆస్తి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. స్టేషన్ నిర్వహణ బాగుందని అభినందిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**బోథ్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బిజెపి మండల అధ్యక్షుడు బోరే రవీందర్ కోరారు. బిజెపి శ్రేణులతో కలిసి తహసిల్దార్ సుభాష్ చంద్రకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ వియోచన దినోత్సవంగా నిర్వహించలని తెలంగాణ చరిత్ర ను శాశ్వతశీగ పరిరక్షించేశీదుకు తెలంగాణ సప్త సంకల్పాలు అమలు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దేశ ప్రధాని 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంటింటికి దీపాలు వెలిగించి ఆశీర్వదించాలని తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జి వి. రమణ,బిజెపి మాజీ జాతీయ కార్యవర్గ నాయకులు అమర్ సింగ్ తిలావత్ ,నాయకులు కదం ప్రశాంత్, పిడుగు అశోక్ రెడ్డి, జక్కుల వెంకటేష్,శేఖన్న, విజయ్, నారాయణ లు పాల్గొన్నారు.

## యూపీఐ ఛార్జీల పేరుతో సామాన్యులపై భారం

**-బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి**



**బోథ్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)**యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.ప్రతి సామాన్యుడి నిత్యజీవితంలో భాగమైన యూపీఐపై ఛార్జీలు విధించడం ప్రజలపై పరోక్ష భారం మోపడమేనని అన్నారు. డిజిటల్ ఇండియా పేరుతో యూపీఐని ప్రోత్సహించి ఇప్పుడు అదే లావాదేవీలపై ఛార్జీలు వేయడం ఎందుకు అని ప్రశ్నించారు. వ్యాపారులపై పడే అదనపు ఖర్చు చివరకు వినియోగదారుడిపైనే పడే అవకాశం ఉంది అని అన్నారు.యూపీఐని సామాన్యుల సౌకర్యంగానే కొనసాగించాలని, ప్రతిపాదిత ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం బేషరతుగా ఆది వాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి








**లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**

**ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ వేయాలి**

**ఆరు నెలలే శాంతియుత పోరాటం**

**ఆ తర్వాత రణరంగమే**

**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్య క్షుడు మైపతి అరుణ్ కుమార్**

**ఉట్నూర్ ఐటిడిఏను ముట్ట డించిన ఆదివాసీ గిరిజనులు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16,(ప్రజా జ్యోతి)** ఆదివాసి గిరిజనులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు శాంతి యుత పోరాటం చేస్తామని, ఈ పోరాటం కూడా కేవలం ఆరు నెలలు మాత్రమేనని, అయినా ప్రభుత్వంలో స్పందన కనిపించినట్లయితే ర ణరంగంగా మారుస్తామని అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే గోండ్వానా ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్య మిస్తామని ఆదివాసి హక్కు ల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా క్టర్ మైపతి అరుణ్ కుమార్ స్పష్టం చేశారు. తుడుం దె బ్బ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యా ప్తంగా చేపడుతున్న ఐటిడి ఏ ల ముట్టడి కార్యక్రమం లో భాగంగా బుధవారం ఆ దివాసి గిరిజనులు ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ఎ దుట బైఠాయించి ధర్నా ని ర్వహించారు. దీనికి ముం దుగా ఉట్నూరు లో భారీ ర్యాలీ నిర్వహించారు.కేబి కాంప్లెక్స్ నుండి ప్రారంభ మైన ఈ ర్యాలీ అంబేద్కర్ చౌక్ మీదుగా ఐటీడీఏ కా ర్యాలయం వరకు సాగింది. అంబేద్కర్ చౌక్‌లో అంబే ద్కర్ విగ్రహాని కి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చే శారు. ఈ ర్యాలీ అనంతరం ఐటీడీఏ పిఓ కార్యాలయం ముందర ఆదివాసి గిరిజను లను ఉద్దేశించి రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని తాము గత కొంత కాలంగా ఉద్య మాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అందువల్లనే రాష్ట్రంలోని ఐటి డిఏ ల ముట్టడి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ శాంతి యుత పోరాటం చేస్తామని అయినా ప్రభుత్వం పట్టిం చుకోకపోతే తర్వాత ఉద్య మాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అందుకు ఆదివా సి గిరిజనులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం కనిపించకపోతే ప్ర త్యేక గోండ్వానా రాష్ట్రం కో సం ఉద్యమిస్తామని పేర్కొ న్నారు. 1976లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో లంబాడీలను ఎస్టీ జాబితాలో కలిపిందని, ఇప్పుడు కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న దృష్ట్యా లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి కాంగ్రెస్ ప్రభుత్వమే తొల గించే బాధ్యతను తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత పది ఏళ్ళు పరిపాలించి న బిఆర్ఎస్ ప్రభుత్వం ఆది వాసి గిరిజనుల సమస్యలు ఏమాత్రం పట్టించుకోలేదని, ఇప్పుడు అధికారంలోకి వ చ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా ఆదివాసి గిరిజనుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాము రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులను, చట్టాలను మాత్రమే అమలు చేయుమంటున్నామని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్‌ల ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి గిరి జనులకు ప్రత్యేక హక్కులు, చట్టాలు కల్పించినప్పటికీ ప్రభుత్వాలు వాటిని పక్కన పెడుతున్నాయని, కొత్తగా ప్రత్యేక జీవోలు తీసుకువ స్తూ ఆదివాసి గిరిజనుల జీ వితాలను విచ్ఛిన్నం చేస్తు న్నాయని ఆరోపించారు. కొ మరం భీమ్ పోరాటం ఫలితంగా అప్పట్లో అదివాసి గిరిజనుల సమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం హై మాండార్ఫ్ కమిషన్ ను వే సిందని, హైమాండార్ఫ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం ఆదివాసి గిరిజనులకు ఏజెన్సీ ప్రాంతాలలో ప్రత్యేక హక్కులు, చట్టాలు కల్పించిన ప్పటికీ పాలకులు వాటిని అమలు పరచలేకపోతు న్నాయని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్ప డితే ఆదివాసి గిరిజనుల సమస్యలు పరిష్కారమవు తాయని ఉద్యమంలో పా ల్గొంటే తెలంగాణ రాష్ట్రం వ చ్చిన తర్వాత కూడా మ రింత దోపిడి జరుగుతోందని, తెలంగాణలో ఉన్న ఆదివాసి గిరిజనుల ఆస్తులను కొల్లగొడుతున్నారని, జల్, జంగల్, జమీన్ కోసం చేప ట్టిన కొమరం భీమ్ ఉద్యమ ఫలితంగా ప్రత్యేక జీవోలు వెలువడినప్పటికీ ఆ జీవో లన్నింటినీ తుంగలో తొక్కు తున్నారని ఆరోపించారు. గోదావరి పరివాహక ప్రాం తం అనేక ప్రాజెక్టులు నిర్మిం చారని, దాదాపు 82 లక్షల ఎకరాల కు సాగునీరు అం దించే విధంగా ఈ ప్రాజెక్టు లు నిర్మించారని, ఆ ప్రాజెక్టు ల ఎగువ, దిగువ ప్రాంతా లలో ఆదివాసి గిరిజనుల వ్యవసాయ భూములు ఉ న్నప్పటికీ వాటికి సాగునీరు అందడం లేదు కానీ కెసి ఆర్, రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు నివసించే ప్రాంతాల వ్యవసాయ భూము లకు మాత్రం ఈ నీరును తరలించుకుపోతున్నారని అన్నారు. తెలంగాణ లో 6వేల మెగావాట్ల విద్యుత్ ఉత్ప త్తి, పెద్ద ఎత్తున ఇసుక ఈ ప్రాంతం నుంచి మైదాన ప్రాంత పెత్తందారులకు వెళ్తుందని ఆరోపించారు. గత పదేళ్ల కెసిఆర్ పాలన లో ఆదివాసి గిరిజనులు పూర్తి గా నష్టపోయారని, గత మూడేళ్ళ రేవంత్ సర్కార్ లో కూడా ఆదివాసి గిరిజ నులకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. రా జ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసి గిరిజ నులకు న్యాయం జరగడం కోసం 29 శాఖలకు 29 ప్ర త్యేక జీవోలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆర్టి కల్ 342 ప్రకారం ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త జీవో లు ఏజెన్సీ ప్రాంతాలలో ఏమాత్రం పనిచేయవని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఆదివాసి గిరిజనుల సమ స్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలని, వలస లంబాడీల సమస్యను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ దివాసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకోవద్దని ఆయన హితవు పలికారు. జాతీయ అధ్యక్షులు కోట్నా క్ విజయ్ కుమార్ మాట్లా డుతూ ఆదివాసి గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం తాము చేస్తున్న పోరాటం ఇక ఆగదని, తమ డిమాం డ్లు పరిష్కరించే వరకు పో రాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఆరు నెలలు మాత్రమే శాంతియు త పోరాటం చేస్తామని త ర్వాత ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఆయ న హెచ్చరించారు. ప్రభు త్వం ఆలోపు తమ డిమాండ్లను ప్రత్యేక కమిషన్ ద్వా రా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పుర్కబాపూ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసి ఫాబాద్ కొమరం భీమ్, మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లాల తుడుం దెబ్బ అధ్య క్షులు మాట్లాడారు. అనంతరం ఐటిడిఏ ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి రాజేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా ఆదివా సీలకు గల హక్కులకు సం బంధించిన ప్రత్యేక జీవో కా పీలను కూడా అందజేశారు.

## రిమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**రిమ్స్‌లో అందజేస్తున్న మధ్యాహ్న భోజన పరిశీలన**

**నాణ్యమైన వైద్యంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలి**

**రిమ్స్ డైరెక్టర్ కు అనిల్ జాదవ్ పలు సూచనలు**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రిని బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మికంగా సంద ర్శించారు. ఆసుపత్రిలో అందజేస్తున్న వైద్యంతో పాటు ఆహారాన్ని పరిశీలించారు. స్థానిక రోగుల సహాయ కులతో మాట్లాడుతూ ఆహార నాణ్యత గురించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన పైటనే విట్ఠల్‌ని పరామర్శించి వారి ఆరోగ్య బాగోగులు అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జేసింగ్ రాథోడ్ ను ఆదేశించారు. వీరి వెంట తిరుమల గౌడ్, రవి నాయక్, రాథోడ్ భీంరావ్, దేవేందర్ రెడ్డి, భూమన్న, సుజిల్ తది తరులు ఉన్నారు.

## నిర్మల్ నుండి పాలజ్ కర్ర గణపతి కి ప్రత్యేక బస్సులు

**డిపో మేనేజర్ పండరి**



**దిలావర్ పూర్ సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ) :**ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో నిర్మల్ నుండి పాలజ్‌లో గల కర్ర గణపతి దర్శనానికి వెళ్ళడానికిభక్తుల కొరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపోమే నేజర్ కే పండరి తెలిపారు. నిర్మల్ నుండి ఛార్జి పెద్దలకు 140/- రూ!! పిల్లలకు 90/- రూ!! లు ఉంటుందని మహిళలకు మహాలక్ష్మి ఉచిత ప్రయాణం వర్తిస్తుందని ఆయన తెలిపారు. వృద్ధాప్య వయసు వారు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ సురక్షితమైన ప్రయాణాన్ని భక్తులందరూ వినియోగించుకొని మీకు ఎలాంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకున్న ఆర్టీసీని వినియోగించుకోవచ్చు అని తెలిపారు భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు మన నిర్మల్ బస్టాండ్ లో గల స్టేషన్ మేనేజర్ 7382842265 లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## యువ టూరిజం క్లబ్స్ పోటీలు విజయవంతం



**ఖానాపూర్ సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి )**విద్యార్థుల్లో పర్యాటక ప్రదేశాలు, చారిత్రక వారసత్వం, సంస్కృతి కళలపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో పాఠశాల స్థాయి యువ టూరిజం క్లబ్స్ పోటీలను బుధవారంఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.పోటీలలో భాగంగా డ్రాయింగ్ సాంస్కృతిక నృత్య పోటీలు నిర్వహించగా, పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను, కళా ప్రతిభను చక్కగా ప్రదర్శించారు. డ్రాయింగ్ పోటీలో విద్యార్థులు పర్యాటక ప్రదేశాలు, ప్రకృతి అందాలు, చారిత్రక కట్టడాలు తదితర అంశాలను చిత్రాల రూపంలో ఆవిష్కరించారు. సాంస్కృతిక నృత్య పోటీలో విద్యార్థులు వివిధ ప్రాంతాల సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్యాలను ప్రదర్శించారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో పర్యాటకంపై అవగాహన, సృజనాత్మకత, సాంస్కృతిక విలువలు వారసత్వ పరిరక్షణపై ఆసక్తి పెంపొందిందని ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య, షేక్ ఇమ్రాన్,జాదవ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## పాల ధర పెంపుతో ప్రజలపై భారం సరికాదు




**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** రైతు పేరుతో సామాన్య ప్రజలపై అదనపు భారం మోపడం సరికాదని ప్రజా జాగృతి సమితి అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. పాల ధరను లీటరుకు రూ.100కు పెంచడం పరిష్కారం కాద న్నారు. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు దాణాపై సబ్సిడీ, మెరుగైన పశువైద్య సేవలు అందించాలని కోరా రు. ధర పెంపుతో రైతుకు ఎంత ప్రయోజనం కలుగుతుందో పూ ర్తి లెక్కలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తాండూరి రాజేష్, కుక్కముడి శ్రీకాంత్ పాల్గొన్నారు

## నీట్ లో సత్తా చాటిన చిన్న బుగ్గారం రైతు బిడ్డ

**--హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు గ్రామస్థులు, నాయకులు**



**నేరడిగొండ, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):**మండలంలోని చిన్న బుగ్గారం గ్రామానికి చెందిన రైతు దంపతులు, కారోబార్ రాథోడ్ సుజాత - రవీందర్ కుమారుడు శ్రీ వర్ధన్ రాథోడ్ జాతీయ స్థాయి వైద్య ప్రవేశ పరీక్ష (నీట్ 2026)లో అద్భుత ప్రతిభ కనబరిచాడు.ఈ పరీక్షలో 432 మార్కులు సాధించి ఆల్ ఇండియా రేంజ్ ( ఏ ఐ ఆర్ )లో 2,01,270వ ర్యాంక్, ఎస్టీ కేటగిరీ విభాగంలో 402వ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ఈ ర్యాంకుల ఆధారంగా నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాల (జి ఎం సి నిర్మల్ )లో ఎంబిబిఎస్ సీటును దక్కించుకున్నాడు. రెక్కలుముక్కలు చేసుకుని వ్యవసాయం చేస్తూ తనను చదివిస్తున్న తల్లిదండ్రుల కష్టాలను తీర్చాలనే నిశ్చయంతో, ఎలాగైనా వైద్య విద్యను అభ్యసించాలనే దృఢ సంకల్పంతో శ్రమించి ఈ లక్ష్యాన్ని ముద్దాడాడు. పట్టుదల, క్రమశిక్షణతో చదివి ఎంబిబిఎస్ సీటు సాధించిన శ్రీ వర్ధన్ రాథోడ్‌ను కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, మండల స్థాయి నాయకులు మరియు పలువురు అధికారులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



**సోనాల, సెప్టెంబర్ 16 ( ప్రజాజ్యోతి ):** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజుని, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ సోనాల మండల బీజేపీ అధ్యక్షులు బోరె రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో మల్లేష్ (తహసీల్దార్)కు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విమోచన పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలను స్మరించుకుంటూ సెప్టెంబర్ 17న ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జీవ రమణ సీనియర్ నాయకులు సుభాష్ సూర్య, బీజేవైఎం జిల్లా నాయకులు మనలా శేఖర్ రంజిత్ సింగ్,బీజేపీ యువనాయకులు కచ్చకాయల హరీష్ పాల్గొన్నారు.

## కేశవ్‌గూడలో 'చేయూత' కొత్త పింఛన్ల సర్వే



**సోనాల, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి ):**సోనాల మండల పరిధి లోని కేశవ్‌గూడ గ్రామంలో బుధవారం 'చేయూత' కొత్త పింఛన్ల క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు ఇంటింటికీ తిరిగి కొత్త పెన్షన్ దరఖాస్తుదారుల వివరాలను సేకరించారు.

## పారదర్శకంగా పెన్షన్ దరఖాస్తుల పరిశీలన



**బోథ్, సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి)** బోథ్ ఎంపీడీవో ఎల్ రమేష్ చేయూత పెన్షన్ దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా పరిశీలించి ఆసరా యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ సోయం బాపూ రావును సన్మానించిన ధరం పూరి గ్రామస్తులు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావు ని బుదవారం ఆయన క్యాంపు కార్యాలయం లో ఇచ్చోడ మండలం లోని ధరంపూరి గ్రామ సర్పంచ్ సోయం విశ్వ నాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాని చారు. అనంతరం వారి గ్రా మంలో ఉన్న సమస్యల ను సోయం బాపూరావు దృష్టికి తీసుకురాగా అధికారులు, ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసు కెళ్లి



పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ వెంట గ్రా మస్తులు ఉద్ధవ్, మారుతీ తదితరులు ఉన్నారు.

# ఆధునిక రుగ్మతలకు చిరు ధాన్యాలే ఔషధం







**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**సిరికొండలో ఘనంగా 'ఆది వాసీ ఆహార వైభవం'**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16, (ప్రజా జ్యోతి)** ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్య సాయ పద్ధతులే సమాజ ఆరోగ్యానికి నిజమైన రక్ష అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం సిరికొండ మండలం నారా యణపూర్‌లో ఆర్‌పీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆదివాసీ ఆహార వైభవం' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్యవసాం పద్ధతులే సమాజ ఆరో గ్యానికి నిజమైన రక్ష అని, నేటి ఆధునిక జీవనశైలిలో తలెత్తుతున్న పలు అనారో గ్య సమస్యలను అధిగమిం చాలంటే మళ్లీ సంప్రదాయ ఆహార విధానాల వైపు మళ్లక తప్పదని అన్నారు. మన పూర్వీకులు అందించిన సహజ సిద్ధమైన ఆహారధాన్యాలు, చిరుధాన్యాల వినియోగంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావర ణహిత సేంద్రీయ సాగును, మిల్లెట్ల ఉత్పత్తిని పెద్దఎత్తు న ప్రోత్సహించాల్సిన అవ సరం ఉందన్నారు. ఆదివాసీల విలక్షణ జీవన సంస్కృతిని, బలవర్ధక ఆహారాన్ని బాహ్య ప్రపంచానికి పరిచయం చేస్తూ, గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్‌పీజీ ఫౌండేషన్ బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగాఅభినందించారు. మహిళలు, చిన్నారుల్లో పోషకాహారలో పాన్ని అరికట్టేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఫుడ్ ఫెస్టివల్' స్టాల్ లను కలెక్టర్ సందర్శించి, స్థానిక చిరు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలతో రూపొందించిన పోషకాలతో కూడిన వంటకాల వివరాలను ఆస క్తిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ గ్రా మస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ఉ ద్యానవన శాఖ అధికారి సందీప్ కుమార్, ఆర్‌పీజీ ఫౌం డేషన్ ప్రతినిధి శ్రీకర్‌రెడ్డి, తెలంగాణ ప్రోగ్రామ్ అధికారి జి.రవికుమార్, స్థానిక సర్పంచ్ విమలాబాయి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పరిసర గ్రామాల రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

**టిజిఎస్ఆర్ టిసి ఆర్.ఎం. కు వినతి**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ రీజియన్‌లో టిజిఎస్ ఆర్ టిసి ఔట్ సో ర్సింగ్ కాంట్రాక్టర్లు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిజిఎస్ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్టా జా యిన్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాస సుభాష్, రాష్ట్ర ఉపాధ్య క్షులు కేసరి ఆంజనేయులు గౌడ్, వేముల అర్జున్ రావు తదితర రీజి యన్ నాయకులు అదిలా బాద్ రీజినల్ మేనేజర్ (ఆ ర్.ఎః.) ని కలిసి వినతి ప త్రం అందజేశారు. ఈ సం దర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కట్టా జాయిన్ బాబు మాట్లా డుతూ, టి జి ఎస్ ఆర్టీసీ డిపోలు, గ్యారేజీలు, బస్ స్టేషన్లలో ఔట్సోర్సింగ్ సేవలను అందిస్తున్న కాంట్రా క్టర్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సంస్థ అధికా రులు సహృదయంతో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. డిపోలు, గ్యారేజీలలో అవసరమైన స్కావెం జర్ సిబ్బందిని కేటాయించాలని, బస్సుల వాషింగ్‌కు అవసరమైన చీపుర్లు, బ్లీ చింగ్ పౌడర్, ఫినాయిల్, యాసిడ్, మాప్ స్టిక్స్ తదిత ర మెటీరియల్‌కు తగిన చార్జీలు చెల్లించాలని, కాంట్రా క్టర్ల ప్రస్తుత 7% మార్జిన్‌ను 15%కు పెంచాలని, ప్రతి ఆరు నెలలకు కనీస వేతనా లు పెరుగుతున్నందున, దానికి అనుగుణంగా కాంట్రా క్ట ర్ మార్జిన్‌ను కూడా సవరించాలని డిమాండ్ చేశారు. వేతనాల హైక్ పేమెంట్‌ను సెక్యూరిటీ డిపాజిట్ లేకుం డా అమలు చేయాలనీ, టి జి ఎస్ ఆర్ టీ సి లో ప్రత్యేక కాంట్రాక్టర్ రిజిస్ట్రేషన్ విధానం ఏర్పాటు చేసి, రిజిస్ట్రేష న్ పొందిన కాంట్రాక్టర్లకు స్థానిక ప్రాధాన్యతతో టెండర్ల లో అవకాశం కల్పించాలని, కార్మికుల వేతనం ?15,000 దాటినప్పుడు వర్తించే స్లాబ్ ప్రకారం ప్రొఫెషనల్ ట్యాక్స్ చెల్లించే విధానం స్పష్టంగా అమలు చేయాలని అన్నా రు. ఔట్సోర్సింగ్ బస్ డ్రైవ ర్లు, కండక్టర్లకు ఈ ఎస్ ఐ, పిఎఫ్ అమలు చేసి సామా జిక భద్రత కల్పించాలని, కాంట్రాక్టర్లపై విధిస్తున్న స్టాంప్ డ్యూటీ విధానాన్ని తొల గించాలని ఈ సమస్యలను పరిశీలించి, కాంట్రాక్టర్లు, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని అసోసి యేషన్ నాయకులు ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ రీజియన్ అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి బండి దేవదాసు చారి, హైదరా బాద్ అధ్యక్షులు పూర్ణ చందర్, జిల్లా ఉపాధ్యక్షులు వి జయ్, నాయకులు బొజా రెడ్డి, కేసరి అజయ్ గౌడ్, అనిల్, ధీరజ్, జె.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓజోన్ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ఆలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం**



**సారంగాపూర్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:**ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఆలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ అటవీ క్షేత్ర అధికారి శ్రీ రామకృష్ణారావు హాజరై మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో ఓజోన్ పొర కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భూమికి రక్షణ కవచంలా పనిచేసే ఓజోన్ పొర సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత (ఖఎ) కిరణాల నుంచి మానవులు, జంతువులు, మొక్కలను రక్షిస్తుందని వివరించారు. ఓజోన్ పొరను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం సారంగాపూర్ ఉప అటవీ క్షేత్ర అధికారి మహమ్మద్ నజీర్ ఖాన్ విద్యార్థులతో ఓజోన్ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్ర నాగకాంత్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ నజీర్ ఖాన్, ఉపాధ్యాయులు సంధ్య, సంతోష్, ఎఫ్ బిఓలు వెన్నెల, సుజాతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో అక్రమంగా గంజాయి సాగు -- నిందితు డి అరెస్ట్

**60 గంజాయి మొక్కల స్వాధీనం**

**సుమారు రూ.6 లక్షల విలువైన గంజాయి మొక్కలు స్వాధీనం**

**అక్రమ గంజాయి సాగుపై కఠిన చర్యలు**

**ఉట్నూర్ ఏఎస్పీ రూత్విక్ సాయి కొట్టే ఐపీఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16,(ప్రజా జ్యోతి)** గాదిగూడ మండలం పర స్వాడ-బి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో పత్తి పంటలో అంతర పంటగా అక్రమంగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు, వ్యవసాయ శాఖ అధి కారుల సమక్షంలో తనిఖీలు నిర్వహించగా 60 గంజాయి మొక్కలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సుమారు 1 నుంచి 3 అడుగుల ఎత్తు పెరిగిన 60 గంజాయి మొ క్కల విలువ సుమారు రూ. 6 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సులభంగా ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తన తండ్రి వ్యవసాయ భూమిలో ప త్తి పంటతో పాటు గంజాయి మొక్కలను సాగు చేసినట్లు నిందితు డు విచారణలో వె ల్లడించినట్లు తెలిపారు. ఈ గంజాయి సాగు చేసిన కోడప మారుతి పగ్గు, వ యస్సు 34 సంవత్సరాలు, వృత్తి: రైతు, నివాసం: పర స్వాడ-బి, గడిగూడ మండలంను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గంజాయి సాగు, విక్రయం, రవాణాకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీ సుకుం టామని ఉట్నూర్ ఏ ఎస్ పి రిత్విక్ సాయి కొట్టే తెలిపారు. గంజాయి సాగు లేదా అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజే యాలని సూచించారు. ఈ దాడిలో నార్నూర్ సీఐ అంజమ్మ, ఎస్సై రమ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం.. జాం గ్రామానికి వైకుంఠధామం

## సొంత నిధులతో నిర్మించిన దాత ఎలేటి అజయ్ రెడ్డి

## ముఖ్య అతిథిగా హాజరైన కూచాడి శ్రీహరిరావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి





**సారంగాపూర్, సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి:** మండలంలోని జాం గ్రామంలో దాత ఎలేటి అజయ్ రెడ్డి తన సొంత నిధులతో నిర్మించిన మహాప్రస్థానం (వైకుంఠధామం)ను బుధవారం ఉదయం ప్రారంభించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠధామాన్ని నిర్మించి అందించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరిరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఎంతో అవసరమైన వైకుంఠధామాన్ని సొంత నిధులతో నిర్మించి అందించిన దాత ఎలేటి అజయ్ రెడ్డి సేవాభావాన్ని అభినందించారు. ప్రజా అవసరాల కోసం దాతలు ముందుకు వచ్చి సేవ చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం కూచాడి శ్రీహరిరావు దాత ఎలేటి అజయ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

**తల్లిదండ్రుల పేర్లపై నిర్మాణం**

దాత ఎలేటి అజయ్ రెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రుల పేర్లపై ఈ వైకుంఠధామం నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామానికి అత్యవసరంగా అవసరమైన వైకుంఠధామాన్ని పూర్తి చేసి ప్రజలకు అందించడం సంతోషంగా ఉందన్నారు.

**పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహణ**

గ్రామ సర్పంచ్ కరీపే రవళి విలాస్ మాట్లాడుతూ వైకుంఠధామం నిర్వహణ బాధ్యతలను గ్రామపంచాయతీ చేపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాం కిషన్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. "తల్లిదండ్రుల జ్ఞాపకార్థం.. జాం గ్రామానికి వైకుంఠధామం"

# ఇది అంతం కాదు..

**సీసీఐ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం...**

**యువతకు ఉద్యోగాలు కల్పించే సీసీఐ పునఃప్రారంభం పై ఎంపీ, ఎమ్మెల్యే కేం ద్రం దృష్టికి తీసుకెళ్లడంలో విఫలం**

**మాజీ మంత్రి జోగు రామన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 16,(ప్రజా జ్యోతి)**సీసీఐ పునః ప్రారంభం కోసం చేపట్టిన ఉద్యమం ఇది అం తం కాదని, రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా ఉ ద్యమాన్ని గ్రామ గ్రామానికీ తీసుకెళ్తామని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. యువతకు వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే సీసీఐ పునఃప్రారంభం పై దృష్టి సారించాలని ఆయన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు సూచించారు. సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టి న రిలే నిరాహార దీక్షలు 39 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, బుధవారం మాజీ మంత్రి జోగు రామన్న దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి సం ఘీభావం తెలిపారు. 39 రో జుల పాటు ఎలాంటి ఆటం కాలు లేకుండా ఉద్యమాన్ని కొనసాగించిన సాధన కమిటీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాలు, పట్టణ ప్రజలను ఆయన అభినందించారు. దీక్షలో పాల్గొన్న పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ 201 8 నుంచి సీసీఐ పునః ప్రారంభం కోసం సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్య మాలు కొనసాగుతున్నాయ నితెలిపారు. బీఆర్ఎస్ పా ర్టీ ఆధ్వర్యంలో సాధన సమితి నిర్వహించిన అనేక కా ర్యక్రమాల్లో భాగస్వామ్యమై, కేంద్ర మంత్రులను కలిసి సీసీఐ పునఃప్రారంభం కోసం విజ్ఞప్తులు చేసినట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజే పీ నాయకులు, కేంద్ర మం త్రులు హన్స్‌రాజ్ గంగారం, నితిన్ గడ్కరీ తదితరులు సీసీఐ పునఃప్రారంభం అంశాన్ని గతంలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను నెర వేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. "అసెంబ్లీ సమావేశాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సీసీఐ పునఃప్రారంభం అంశాన్ని ఎందుకు ప్రస్తావించ లేకపోయారు?" అని జోగు రామన్న ప్రశ్నించారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, ఆదిలాబాద్ యువత భవిష్యత్తుకు ఉప యోగపడే సీసీఐ పునః ప్రా రంభంపై ఎంపీ, ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలని అన్నారు. సీసీఐ పునఃప్రారంభం కోసం హరీశ్‌రావు, కేటీఆర్‌లతో కలిసి 20 వేల మందితో భారీ సభ నిర్వహించేలా కార్యా చరణ రూపొందిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. గ్రామాల్లో కళాకారుల ప్రచార కార్యక్రమాలకు పోలీసులు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయని, అవసరమైన న్యాయపర మైన సూచనలు తీసుకుని అనుమతులు పొంది గ్రా మాల్లో ప్రచారం కొనసాగిస్తా మని చెప్పారు. 39 రోజులు గా సీసీఐ సాధన సమితి చే పట్టిన దీక్షలతో సీసీఐ పునః ప్రారంభం అంశంపై ప్రజల్లో చర్చ మరింత పెరిగిందని జోగు రామన్న అన్నారు. దీక్షలపై అసత్య ప్రచారం చే సిన బీజేపీ సోషల్ మీడి యా కార్యకర్తలకు సీసీఐ పు నఃప్రారంభంపై మాట్లాడే నై తిక హక్కు లేదని ఆయన విమర్శించారు. సీసీఐ పునః ప్రారంభంపై స్థానిక ఎంపీ, ఎ మ్మెల్యేల వైఖరి, వారు చేస్తు న్న ప్రయత్నాలపై గ్రామాల్లో ప్రజల్లో చర్చ జరిగేలా సాధన సమితి ఉద్యమం విజయవంత మైందని జోగు రామన్న పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి గ్రామ గ్రా మానికీ తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనాల మల్లేష్, యాసం నర్సింగ్‌రావు, దాసరి రమేష్, లోకారి పోశెట్టి, వెంకట్ నారాయణ, జయసింగ్, కొండ గంగాధర్, అశోక్ స్వామి, ఈశ్వర్ దాస్, మెట్టు ప్రలాద్, స్వరూప రాణి, బుడగం మమత, మంజుల, సలీమ్, సాజితుద్దీన్, చందాల రాజన్న, ఎజాజ్ తదితరులు పా ల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



**మంచిర్యాల, 16,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** 2026--27 సీజన్‌లో జిల్లాలో రైతుల నుంచి వరిధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అన్ని నిబంధనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అధికారులను ఆదేశించారు.బుధవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్‌తో కలిసి గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాల శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కోసం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 117 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. నిబంధనలకు లోబడి మాత్రమే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల ధాన్యానికి మాత్రమే క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సీ గ్రేడ్ ధాన్యానికి రూ.2,441 ధరగా నిర్ణయించినట్లు వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు, జాప్యం కలగకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డీపీఎంలు, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా సమాఖ్య ప్రతినిధులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సర్వేకు రైతులు సహకరించాలి

**సరండి గ్రామపంచాయతీ వాలంటీర్ జాడి రాజ్‌కుమార్**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న పంటల సర్వేకు రైతులు సహకరించాలని వాలంటీర్ జాడి రాజ్‌కుమార్ కోరారు. గ్రామంలో వ్యవసాయ పంటల వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ పొలాలకు సంబంధించిన వివరాలను సర్వే సిబ్బందికి అందించి, పంటల వివరాల నమోదుకు సహకరించాలని సూచించారు. సర్వే ద్వారా సేకరించే వివరాలు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, రైతులకు అందే సేవలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతులు సర్వే సిబ్బందికి అవసరమైన సమాచారం అందించి సర్వే విజయవంతంగా పూర్తయ్యేలా సహకరించాలని వాలంటీర్ జాడి రాజ్‌కుమార్ కోరారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, మహిళలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో కీలక ఘట్టమన్నారు. భూమి కోసం, వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ సూపర్‌బజార్‌లో ఏఐటీయూసీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ప్రారంభించి, యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండీ అక్బర్ అలీ, సేలంద్ర సత్యనారాయణ, లింగయ్య, సుదర్శన్, మిట్టపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల అలాయి బలాయి సభను విజయవంతం చేయండి



**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)** : బీసీ రచయితల సమాఖ్య మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో బుధవారం జన్మభూమి నగర్‌లో "వెంటాడే కలాలు--వెనుకబడిన కులాలు" బీసీ కులాల అలాయి బలాయి సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సెప్టెంబర్ 20న ఆదివారం హైదరాబాద్‌లోని సుందర య్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న "వెంటాడే కలాలు--వెనుకబడిన కులాలు" పుస్తక రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు."వెంటాడే కలాలు--వెనుకబడిన కులాలు" పుస్తకం తెలుగు సాహిత్యంలో బీసీ అస్తిత్వవాద కవిత్వా నికి దిక్సూచిగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. ఇది కేవలం కవితా సంకలనం మాత్రమే కాదని, అణచివేతకు గురైన బీసీ సమాజం తమ హక్కులు, అస్తిత్వం కోసం స్వయంగా ప్రశ్నించ డం ప్రారంభించిన చారిత్రక దశకు ప్రతీకగా నిలిచిందని అన్నారు ప్రముఖ కవి, రచయిత జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో 2001లో వెలువడిన ఈ సంకలనంలో 23 మందికి పైగా కవులు తమ పదునైన కవిత్వంతో భాగస్వాములయ్యారని తెలిపారు. బీసీల వృత్తులు, వారి సామాజిక జీవితంలోని వైరుధ్యాలు, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను కవిత్వ ధిక్కారంతో ప్రశ్నించిన గొప్ప సంకలనంగా దీనిని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే ఆలోచనలను ప్రతిబింబిస్తూ వెలువడిన ఈ పుస్తకం బీసీ సాహిత్య చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని అన్నారు.హైదరాబాద్‌లో జరిగే అలాయి బలాయి సభకు బీసీ కవులు, రచయితలు, బుద్ధిజీవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ రచయితల సమాఖ్య జిల్లా కన్వీనర్ గోపగాని రవీందర్, బీసీ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జిల్లా రంగు రాజేశం, తెలంగాణ రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి నాగవర్ష్మ ముత్యం, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి కన్వీనర్ మోతె రామదాసు, కవయిత్రి శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**హమారా ప్రసాద్ దిష్టిబొమ్మ దహనం**



**సారంగాపూర్ సెప్టెంబర్ 16, ప్రజా జ్యోతి** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, కించపరిచే విధంగా పోస్టులు చేసిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ.. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై ప్రభుత్వం, పోలీసులు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

**ఆకట్టుకున్న ప్రజా కళాకారులూ దరువు భోజన్న**

నిరసన కార్యక్రమంలో సారంగాపూర్ గ్రామానికి చెందిన ఉత్తమ కళాకారుడి అవార్డు, రివార్డు గ్రహీత, ప్రజా కళాకారుడు దరువు భోజన్న తనదైన ప్రత్యేక శైలిలో డప్పు వాయిద్యంతో ఆకట్టుకున్నారు. డప్పు దరువులతో కార్యక్రమంలో ఉత్సాహాన్ని నింపుతూ పాల్గొన్న వారిని ఉర్రూతలూగించారు. ఆయన కళా ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## స్వేచ్ఛా స్ఫూర్తిని తరతరాలకు అందించాలి

**తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 16 (ప్రజాజ్యోతి):** తెలంగాణ త్యాగాలు, పోరాటాల పునాదులపై రూపుదిద్దుకుందని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ అన్నారు. సెప్టెంబర్ 17ను కేవలం ఒక తేదీగా కాకుండా ప్రజల పోరాటాలు, త్యాగాలను గుర్తుచేసుకునే చారిత్రక రోజుగా భావించాలని తెలిపారు. స్వేచ్ఛ, హక్కులు, ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కొమురం భీమ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులు యువత, మహిళలు, గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేయాలని కోరారు. త్యాగధనుల చిత్రపటాలకు పూలమాలలు వేయడం మాత్రమే కాకుండా వారి ఆశయాలను ప్రజాసేవ ద్వారా ఆచరణలో చూపించడమే నిజమైన నివాళి అన్నారు. తెలంగాణ భవిష్యత్తును నిర్మించడంలో యువత కీలక పాత్ర పోషించాలని, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యంపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. త్యాగాలను స్మరించుకుంటూ ప్రజల సంక్షేమం, సామాజిక ఐక్యత, గ్రామీణాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని నారాయణ ఆకాంక్షించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**మంచిర్యాల, 16, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం కోటపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు ఆపార్ నమోదును, బేస్‌లైన్ పరీక్షల నివేదికలను పరిశీలించారు. విద్యార్థుల విద్యా పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం వేమనపల్లి మండలం కల్మల్‌పేటలోని యు.పి.ఎస్.ను సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. నోటీసులు అందుకున్న స్థానికులతో మాట్లాడి నోటీసులకు సంబంధించిన వివరాలు, వారి అభ్యంతరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రక్రియపై అవసరమైన సమాచారం అందించాలని, అందిన అభ్యంతరాలు, సంబంధిత రికార్డులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్, మండలంలో స్థానిక సంస్థల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ సమాఖ్య సంఘం భవనాల పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి సంరక్షణ పనులను సమర్థవంతంగా చేపట్టి వర్షపు నీటిని నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ గ్రామీణ పథకం కింద గ్రామాల్లో చేపడుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, తడి--పొడి చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలని, గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరులను పెంచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలంలోని వీధి దీపాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజారం గ్రామంలోని దశావతార విగ్రహాలను సందర్శించిన ఆయన స్థానికులతో మాట్లాడి విగ్రహాలకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, ప్రాధాన్యత గురించి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని పశుసంవర్ధక, పశు జనన నియంత్రణ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి, ఎస్ఐ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కె. హరిత అకస్మిక తనిఖీలో భాగంగా

కాగజ్నగర్ లోని గన్నారంలో ఉన్న తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల సందర్శన

ఉపాధ్యాయుల హాజరు పట్టిక,వంటశాల సరుకుల నిల్వ గది, పరిసరాల పరిశీలన:

విద్యార్థులలో పఠన  సమర్ధాన్ని నిర్వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలి:

100% విద్యార్థులు గురుకులంలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక  చర్యలు తీసుకోవాలి పాలనాధికారి హరిత:

సెప్టెంబర్16,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:ప్రతినిధి కబీర్ అహ్మద్:







**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)**నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండలం గన్నారంలో గల తెలంగాణ మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను ఆకసికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని నిర్వహించి వారికి అర్థమయ్యే రీతిలో పాటలను బోధించాలని, విద్యార్థులు 100 శాతం గురుకులంలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని, గురుకుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ సమయ పాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## చిన్నారిపై జరిగిన లైంగిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్న బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతా

**నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డా.సాహేరా బాను**

**సెప్టెంబర్16,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి ప్రతినిధి: కబీర్ అహ్మద్: ఆసిఫాబాద్:** ఐదేళ్ల చిన్నారిపై జరిగిన లైంగిక దాడి ఘటనను నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షురాలు డా. సాహెరా భాను తీవ్రంగా ఖండించారు. చిన్నారుల భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా, వేగంగా దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత చిన్నారికి, కుటుంబానికి అవసరమైన వైద్య, మానసిక, న్యాయ సహాయం అందించాలని సూచించారు. చిన్నారులపై హింసకు సమాజంలో ఎలాంటి స్థానం ఉండకూడదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ స్వరం కొనసాగుతుందని డా. సాహెరా భాను స్పష్టం చేశారు.



## నేడు ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**మంచిర్యాల, 16,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నేడు ఉదయం 10 గంటలకు ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## పొంగులేటి పై బి ఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు తగదు

**మేకల మల్లిబాబు యాదవ్**

**ఇల్లందు :** ఇల్లందు నియోజకవర్గం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంచలనాత్మక నిర్ణయాలతో పాలన చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న భయం తో ప్రభుత్వ కీలక నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, దానిలో భాగంగా రెవిన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు అతి చేరువవుతున్న ప్రియతమ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలను పొంగులేటి ముఖ్య అనుచరులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ తీవ్రంగా ఖండించారు బుధవారం నాడు జరిగిన పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ ద్వారా అధికారంలోకి వచ్చిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ధ్వంసం చేయడం జరిగిందని, 58,59 జీవోలను కొత్తగా ప్రవేశపెట్టి ఎక్కడ ఖాళీ భూములు ఉంటే ఈ జీవో ను ఉపయోగించి టిఆర్ఎస్ నాయకులు

# గణేష్ ఉత్సవాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నీతిక పంత్ పోలీసులకు సూచన

**గణేష్ మండపాల వద్ద భద్రతా ఏర్పాట్ల ను పరిశీలించిన జిల్లా ఎస్పీ నితికా పంత్**

**సెప్టెంబర్16,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి ప్రతినిధి: కబీర్ అహ్మద్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలోని హాలో గణేష్ మండపాలను సందర్శించి భద్రత, బందోబస్తు పరిశీలించారు. అనంతరం జిల్లా ఎస్పీ  జిల్లాలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది వివరాలు, బందోబస్తు పాయింట్లు, సిబ్బంది అప్రమత్తత తదితర అంశాలను పరిశీలించారు. ప్రతి మండపం వద్ద నిర్వహిస్తున్న పాయింట్ బుక్‌లను తనిఖీ చేసి, విధుల్లో భాగంగా సిబ్బంది నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద



వ్యక్తులు, వస్తువులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయం తో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నీతిక పంత్ సూచించారు. ప్రజలు,గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దిన్, టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో పోరాటలను అడ్డుకోలేరు







**సిఐటియు జిల్లాకార్యదర్శి ఎ.జె.రమేష్**

**నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సీఐటీయూ సామూహిక దీక్షలు**

**భద్రాద్రి :** సమరశీలపోరాటలకు సందంకండి పోరాటాల కు అండగావుంటాం ధీక్షలకు జూవీ,దీ=ూసహా ప్రజాసంఘాల మద్ధతుఈరోజు సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కార్మిక ప్రజా పోరాటాలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి అధ్యక్షులు జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రారంభించి మాట్లాడారు.లి లిగత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చి అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడిచినప్పటికీ, కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలలోఒక్కహామీనికూడచేయలేదన్నారు.కార్మికులకుఇచ్చినహామీల అమలు పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది విమర్శించారు. కార్మిక వర్గం తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన - పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు వివిధ జిల్లాల్లో తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు. అర్ధరాత్రి పూట మహిళాకార్మికులఇండ్లకు వెళ్ళి దౌర్జన్యపూరితంగా వ్యహరిస్తున్నారని పెర్కొన్నారు. మహిళాకార్మికులంటే ప్రభుత్వానికి చులకన భావంవుందన్నారు. నిర్బంధం ఇదే రూపంలో కొనసాగిస్తే ప్రతిఘటన కూడా తీవ్రస్థాయిలో ఉంటుందని హెచ్చరించారు భవిష్యత్తులో మరిన్ని సమరసిల పోరాటాలకు కార్మిక వర్గం సమయతమవుతుందని పేర్కొన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం కార్మికుల వేతనాలు పెంచాలని స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని రాష్ట్రంలోని ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం సిఐటియు తోటి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే గత పాలకులకు పట్టిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో కనీసం ధర్నా చేసుకునేందు కు కూడా అనుమతిని నిరాకరిస్తున్నారు. ఇది కార్మికుల హక్కులను అప్రాజాస్వామికంగా నిరాకరించటమేనని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదనిఅన్నారు. కార్మిక పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందని తెలిపారు . లి2026 సెప్టెంబర్ 8,9తేదీల్లో జరిగిన అంగన్వాడీ,ఆశా రెండు సంఘాల "ఛలో హైదరాబాద్" పిలుపులను భగ్నం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ పడరాని పాట్లు పడింది. వివిధ జిల్లాల్లో నాయకులను ఇండ్ల వద్దే ముందు రోజు రాత్రే అరెస్టులు చేశారు. సిఐటియు రాష్ట్ర నాయకులను సైతం తెల్లవారిఝూము నుండే వేటాడారు. వందలాది మంది పోలీసులు తమ బలగాలతో వచ్చి అక్రమ ముందస్తు అరెస్ట్ లకు పాల్పడుతున్నారు. పోలీసుల చర్యల మూలంగా ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా పనిచేస్తున్న సిఐటియు నాయకులను సంఘ వ్యతిరేక శక్తులుగా చిత్రీకరించడమే. అన్నారు.నిర్బంధాన్నిఅరెస్టులను ఖండించారు. కార్మిక హక్కులపై కాంగ్రెస్ దాడి చేస్తుందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పేర్కొన్నారు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు కొత్తగూడెంలో సంఘీభావం తెలిపి రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదు. మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి పథకం మినహా ఏ ఒక్క గ్యారంటీని అమలు చేయలేదు. ఆశా వర్కర్స్ రూ.18,000/-ల ఫిక్స్డ్ వేతనం, పిఎఫ్ సౌకర్యం అమలు,గ్రామ పంచాయితీ, మున్సిపల్, విద్యుత్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, బిల్డింగ్, హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు డిమాండ్ చేశారు. సమస్యలపరిష్కారంకోసం ఆందోళన- పోరాటాలు చేస్తునన్నకార్మికులతోబాధ్యత కల్గిన రాష్ట్ర ప్రభుత్వం చర్చలుజరిపికార్మిక సమస్యలను పరిష్కరించాలని ,రైతు సంఘం ,జిల్లాకార్యదర్శి అన్నవరపు సత్యనారయణ, వ్యవసా య కార్మికసంఘంజిల్లా అధ్యక్షులు అన్నవరపుకనకయ్య నాయకులు సంజీవ్, ఐద్వానాయకు లక్ష్మి నాయకులు బాలరాజు,హరికృకష్ణ నాయకులు నాగకృష్ణ,ు=ూ నాయకులు సురేష్,డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకుండా ఆందో ళనా-పోరాటాలు నిర్వహిస్తున్న కార్మికులను అణచివేస్తూ తీవ్ర నిర్భంధాన్ని ప్రయోగించటాన్నిఖండించారు. సామూహిక దీక్ష ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా జిల్లా కోశాధికారి జి పద్మ జిల్లా ఆఫీస్ బేరర్లు పిట్టల అర్జున్ దొడ్డ రవికుమార్ ఈసం వెంకటమ్మ భూక్య రమేష్ గద్దల శ్రీను సత్య రాజేష్ ధనలక్ష్మి జూవీనాయకులు మం.బి.నర్సారెడ్డి పాల్గొన్నారు దీక్షలో వందలాది మంది కార్మికులు కూర్చున్నారు కూర్చున్నారు.